


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

మంగళవారం,
నవంబర్ 19, 2024

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-



## మహారాష్ట్రలో ముగిసిన ప్రచారం.. రేపే పోలింగ్

మహారాష్ట్రలో 2 కూటములకూ సవాలే



తుది మెరిట్ జాబితా

## ఇప్పుడే ఖరారు చేయం

పీజీ మెడికల్ కౌన్సెలింగ్‌పై హైకోర్టుకు హెల్త్ వర్సిటీ హామీ



## బీఆర్ఎస్ హయాంలో సర్వేతో దోపిడీ

నాటి వివరాలు ఎక్కడున్నాయో తెలియడం లేదు

ప్రజల కష్టాలు తెలుసుకునేందుకే తాజా సర్వే: పొంగులేటి



# మణిపూర్ పరిస్థితే లగచర్లలోనూ

- హక్కుల కోసం 9 నెలలుగా గిరిజనుల పోరాటం
- దమనకాండపై రాహుల్, మోదీ స్పందించాలి
- రూ.60 లక్షలు భూమికి
- రూ.8 లక్షలైనా ఇవ్వరా?
- రేవంత్ రెడ్డి సోదరుడికి ఏ హెూదాతో ప్రోటోకాల్?
- ప్రభుత్వాన్ని అస్థిరపర్చం.. రేవంతే ఐదేళ్లూ ఉండాలి
- ఆ తర్వాత 15 ఏళ్లు మేమే.. ఢిల్లీలో కేటీఆర్

న్యూఢిల్లీ, నవంబరు 18 : తెలంగాణలోని లగచర్లలోనూ మణిపూర్ వంటి పరిస్థితే ఉందని, అక్కడి గిరిజనుల గోడు దేశమంతా వినాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కోరారు. తెలంగాణలో గిరిజనులకు న్యాయం దక్కడం లేదని, అందుకే వారి సమస్యను దేశ రాజధాని ఢిల్లీకి తీసుకొచ్చామని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని అస్థిరపరచాల్సిన అవసరం తమకు లేదని, ఐదేళ్లూ ఆయన ముఖ్యమంత్రిగా కొనసాగాలని కోరుకుంటున్నామన్నారు. ఢిల్లీకి కావాల్సిన మూటలు అందించగల సత్తా రాష్ట్రంలో రేవంత్ రెడ్డికి మాత్రమే ఉందన్నారు. అందుకే ఆయనే ఐదేళ్లూ ముఖ్యమంత్రిగా ఉంటాడని భావిస్తున్నానని, ఉండాలని కోరుకుంటున్నామన్నారు. ఆ తర్వాత 15ఏళ్లు అధికారం తమదేనన్నారు. సోమవారం ఢిల్లీలోని కానిస్టిట్యూషన్ క్లబ్‌లో లగచర్ల బాధితులతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. తొలుత లగచర్ల ఘటన, రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డిల గత వ్యాఖ్యల వీడియోను ప్రదర్శించారు. ఆ తర్వాత కేటీఆర్ మాట్లాడుతూ మణిపూర్, ముంబైలోని ధారావి, యూపీలోని ఝాన్సీ ఘటనపై తాము విచారం వ్యక్తం చేస్తున్నామని, లగచర్ల ఘటన

(మిగతా 2వ పేజీలో)

# మోదీజీ.. సవాల్ చేస్తున్నా కమిటీని పంపండి!: సీఎం రేవంత్

- పుణేలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- మా గ్యారంటీలు కచ్చితం.. మీలా విఫల హామీలు కాదు
- కేంద్ర మంత్రి, అధికారి ఆధ్వర్యంలో కమిటీని పంపండి
- మా హామీల అమలు వివరాలన్నీ అందజేస్తా..
- ఏదైనా తప్పు ఉంటే క్షమాపణలు చెప్తా..



ముంబై: పదకొండేళ్ల పాలన తర్వాత కూడా ప్రధాని మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వానికి చెప్పుకోవడానికి ఒక్క విజయగాథ లేదని సీఎం రేవంత్ విమర్శించారు. వారికి చెప్పుకోవడానికి ఏమీ లేకనే తెలంగాణ, కర్ణాటక, హిమాచల్‌ప్రదేశ్‌లలోని కాంగ్రెస్ ప్రభుత్వాలపై ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ప్రచారం చేసిన రేవంత్ సోమవారం పుణెలో మీడియాతో మాట్లాడారు. మోదీ ప్రధాని అయ్యాక కార్పొరేట్ కంపెనీలకు రూ.16 లక్షల కోట్ల అప్పులు మాఫీ చేశారని.. అదే తాము రైతులకు రుణమాఫీ చేస్తే బీజేపీ నేతలు ప్రశ్నించడం ఏమిటని నిలదీశారు. తెలంగాణలో కాంగ్రెస్ హామీల అమలు విషయంలో ప్రధాని మోదీకి సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు. "ఇచ్చిన హామీలన్నింటిలో విఫలమైన ప్రధాని నరేంద్ర మోదీ.. తెలంగాణ, కర్ణాటక, హిమాచల్‌ప్రదేశ్‌లలోని కాంగ్రెస్ ప్రభుత్వాల హామీలపై ఆరోపణలు చేస్తున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నీ పూర్తి చేసింది. ఈ విషయంలో తెలంగాణ ముఖ్యమంత్రి హెూదాలో నేను మోదీకి సవాల్ విసురుతున్నాను. కేంద్ర మంత్రి లేదా కేంద్ర ఉన్నతాధికారి ఆధ్వర్యంలో ఒక కమిటీ వేసి తెలంగాణకు పంపండి. మేం ఇచ్చిన హామీలన్నీ పూర్తి చేస్తున్న వివరాలన్నీ వారికి ఇస్తాం. అవసరమైతే వారు హైదరాబాద్‌కు వచ్చేందుకు

(మిగతా 2వ పేజీలో)



## తిరుపతి ప్రజలకు శ్రీవారి దర్శనంపై పవన్ కల్యాణ్ స్పందన

నేడు టీటీడీ ధర్మకర్తల మండలి సమావేశం

ప్రతి నెల మొదటి మంగళవారం తిరుపతి ప్రజలకు శ్రీవారి దర్శనం

చైర్మన్ బీఆర్ నాయుడు అధ్యక్షతన కీలక నిర్ణయం.. అభినందించిన పవన్ కల్యాణ్


## కర్ఫ్యూ ఉల్లంఘించి అల్లర్లు

మణిపూర్‌లో మరింత క్షీణించిన పరిస్థితి

ప్రభుత్వ ఆఫీసులకు నిరసనకారుల తాళాలు

మణిపూర్‌కు అదనంగా 5 వేల బలగాలు





## అమెరికా పోలీసుల అదుపులో అన్మోల్ బిష్ణోయ్

## పిల్లలు ఎందరున్నా పోటీకి ఓకే

దృష్టిలో పెట్టుకుని జనాభా పెరుగదలను నియంత్రించడానికి అప్పుడీ చట్టం అవసరమైంది. గ్రామ పంచాయతీలు, మండల ప్రజా పరిషత్, జిల్లా ప్రజాపరిషత్ ఎన్నికలకు దీనిని వర్తింపజేశారు. ఇప్పుడు పరిస్థితులు మారాయి. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే (ఎన్ఎఫ్‌హెచ్ఎస్) ప్రకారం.. దేశవ్యాప్తంగా సంతానోత్పత్తి రేటు తగ్గిపోతోంది. 1993-94లో 3.7గా ఉన్న ఈ రేటు ఇప్పుడు 2.1కి తగ్గిపోయింది. మన రాష్ట్రంలో ఇది 1.6కి పడిపోయింది. సంతానోత్పత్తి రేటు తగ్గిపోవడంతో పాటు జనాభాలో 15 ఏళ్ల కంటే తక్కువ వయసు ఉన్న వారి సంఖ్య భారీగా పడిపోతోంది. 2015-16లో దేశ జనాభాలో 15 ఏళ్ల వయస్కులు 28.6 శాతం ఉంటే ఇప్పుడు 2 శాతానికి తగ్గిపోయింది. ఇది మన దేశ వృద్ధి రేటుపై ప్రభావం చూపే అవకాశముంది.

## మోదీజీ.. సవాల్ చేస్తున్నా కమిటీని పంపండి!: సీఎం రేవంత్

విమాన ఖర్చులు కూడా మేమే భరిస్తాం. మహారాష్ట్ర ఎన్నికల ప్రచారం సోమవారం ముగిసింది. మంగళవారం బీజేపీ నాయకులు హైదరాబాద్‌కు వస్తే సచివాలయంలో కూర్చోబెట్టి నేను చెప్పిన ప్రతి అంశంపై వివరాలు అందజేస్తా. అందులో ఏవైనా తప్పులు ఉంటే క్షమాపణలు చెబుతా..” అని చెప్పారు. తమ గ్యారంటీలన్ని ఖచ్చితమైనవని, మోదీలా విఫల హామీలు కాదని వ్యాఖ్యానించారు. బీజేపీ అంటే భారతీయ జనతా పార్టీ కాదని.. భారతీయ జూటా (అబద్ధాల) పార్టీ అని అభివర్ణించారు.

## తిరుపతి ప్రజలకు శ్రీవారి దర్శనంపై పవన్ కల్యాణ్ స్పందన

**నేడు టీటీడీ ధర్మకర్తల మండలి సమావేశం**

**ప్రతి నెల మొదటి మంగళవారం తిరుపతి ప్రజలకు శ్రీవారి దర్శనం**

**చైర్మన్ బీఆర్ నాయుడు అధ్యక్షతన కీలక నిర్ణయం.. అభినందించిన పవన్ కల్యాణ్**

టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు అధ్యక్షతన నేడు ధర్మకర్తల మండలి సమావేశం జరిగింది. తిరుపతి ప్రజలకు ప్రతి నెల మొదటి మంగళవారం శ్రీవారి దర్శనం అవకాశం కల్పించాలని ఈ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. దీనిపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు. ఈ నిర్ణయం తిరుపతి ప్రజలకు ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందని తెలిపారు. టీటీడీ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని, టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, ఇతర పాలకమండలి సభ్యులకు అభినందనలు తెలుపుతున్నానని వెల్లడించారు. తిరుమల వెంకటేశ్వరస్వామి దర్శనం విషయాన్ని తిరుపతి ప్రజలు ఎన్నికల సమయంలో తన దృష్టికి తీసుకువచ్చారని, ఇప్పుడు టీటీడీ నూతన పాలకమండలి తొలి సమావేశంలోనే ఈ నిర్ణయం తీసుకోవడం హర్షణీయమని పవన్ పేర్కొన్నారు. తిరుమల పవిత్రతను పరిరక్షించే దిశగా ఆలోచనలు చేస్తూ, ఆ మేరకు అధికార యంత్రాంగానికి దిశానిర్దేశం చేస్తూ నడిపిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని వివరించారు. ఈ మేరకు పవన్ కల్యాణ్ ఓ ప్రకటన విడుదల చేశారు.



## మణిపూర్ పరిస్థితే లగచర్లలోనూ

వాటికంటే తక్కువేం కాదన్నారు. తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం గిరిజన మహిళలపై చేసిన అఘాయిత్యాలను దేశ ప్రజలందరికీ తెలిసేలా చేసేందుకే ఢిల్లీకి వచ్చామన్నారు. రైతులు, బీసీ, దళితులు, గిరిజనుల సంక్షేమం గురించి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ పదే పదే ప్రస్తావిస్తారని, అయితే రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గం కొడంగల్‌లో గిరిజన మహిళల ఆవేదనను రాహుల్ వినాలన్నారు. అర్ధరాత్రి పోలీసులు వచ్చి ఎలా లైంగిక దాడులు చేస్తున్నారో, ఎలా శారీరకంగా హింసించారో, ఎలా అరెస్టులు చేస్తున్నారో లగచర్ల బాధితులు వివరంగా చెబుతున్నారని, ఆ దమనకాండపై ప్రధాని మోదీ, రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే ఎందుకు స్పందించడం లేదని కేటీఆర్ ప్రశ్నించారు. దేశంలో తెలంగాణ అనే రాష్ట్రం ఉందని ప్రధాని మరిచిపోయారా? అని వ్యాఖ్యానించారు. 50 నుంచి 60 ఏళ్లుగా ఇవే భూములపై ఆధారపడి బతుకున్నామని, రేవంత్‌రెడ్డి అల్లుడి ఫార్మా కంపెనీ కోసం తమ భూములను కోల్పోవాలా? అని గిరిజనులు ప్రశ్నిస్తున్నారన్నారు. తెలంగాణలో చిన్నపిల్లలు పిలిచినా వస్తానని చెప్పిన రాహుల్‌కు గిరిజన మహిళ ఆక్రందనలు ఎందుకు వినిపించటం లేదన్నారు. రాజ్యాంగ పరిరక్షణ అంటూ రాహుల్ మాటలు చెప్పడం కాదని, కాంగ్రెస్ ముఖ్యమంత్రి అరాచకాలను ఆపాలన్నారు.

**9 నెలలుగా పోరాడుతుంటే...**

తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచిగిరిజనుల భూములు లాక్కునే ప్రయత్నం జరుగుతోందని కేటీఆర్ ఆరోపించారు. ఫార్మా విలేజ్ కోసం తమ భూములు ఇవ్వబోమని 9 నెలలుగా లగచర్ల రైతులు పోరాటం చేస్తుంటే ముఖ్యమంత్రి సహా ఎవరూ వారికి సమయం ఇవ్వలేదన్నారు. కలెక్టర్ వచ్చినప్పుడు నిరసన తెలిపినందుకు వారిని అరెస్టు చేశారన్నారు. దాదాపు 30 మంది రైతులపై థర్డ్ డిగ్రీ ప్రయోగించారన్నారు. సంగారెడ్డి జైలుకెళ్లి చూశామని, వాళ్లు నడవలేకపోతున్నారని తెలిపారు. కొట్టామని జడ్జి ముందు చెబితే మళ్లీ కొట్టి కుటుంబ సభ్యులపై కేసులు పెడతామని బెదిరిస్తున్నారన్నారు. లగచర్లలోనే కాదని, భూములు ఇవ్వబోమని సంగారెడ్డిలో కూడా రైతులు ఆందోళన చేశారన్నారు. రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని పూర్తిగా వాళ్ల ఫ్యామిలీ ప్యాకేజ్‌గా మార్చేస్తున్నారన్నారు. తాము ఫార్మాసిటీ కోసం దాదాపు 14 వేల ఎకరాల భూమి సేకరించామని, అయితే తాము రైతులను ఒప్పించి, మెప్పించి వారికి సరైన పరిహారం ఇచ్చామన్నారు. భూమి ఇచ్చే రైతులకు అన్యాయం జరగవద్దని కాంగ్రెస్ పార్టీయే భూసేకరణ చట్టం తీసుకొచ్చిందని, కానీ తెలంగాణలో గిరిజనుల భూముల విలువ రూ.60 లక్షలు ఉంటే, కనీసం రూ.8 లక్షలు కూడా ఇవ్వడం లేదన్నారు.

**రేవంత్ ప్రైవేట్ సైన్యంగా పోలీసులు**

సీఎం రేవంత్ రెడ్డికి ప్రైవేట్ సైన్యంగా పోలీసులు వ్యవహరిస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. సీఎం సోదరుడు రైతులను బెదిరిస్తూ, పాల్పడుతున్న అరాచకాలపై ఇప్పటికీ ఒక్క కేసు కూడా పెట్టలేదన్నారు. ఆయన వార్డు సభ్యుడు కూడా కాదని, కానీ ఆయనకు ప్రోటోకాల్ ఇచ్చి కలెక్టర్ వచ్చి స్వాగతం పలుకుతున్నారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అకృత్యాలపై, ప్రజల సమస్యలపై బీజేపీ నాయకులు మాట్లాడటం లేదన్నారు. లగచర్ల బాధితులకు ఎస్సీ, ఎస్టీ, మహిళా, మానవ హక్కుల కమిషన్ల ద్వారా న్యాయం జరుగుతుందనే నమ్మకం ఉందని కేటీఆర్ అన్నారు. అఘాయిత్యాలకు పాల్పడిన పోలీసులకు నోటీసులు ఇస్తారని ఆశిస్తున్నామని తెలిపారు. కేంద్రానికి కూడా మనసుంటే ఈ విషయంలో వెంటనే విచారణ జరపాలని డిమాండ్ చేశారు.

# బీఆర్ఎస్ హయాంలో సర్వేతో దోపిడీ

**నాటి వివరాలు ఎక్కడున్నాయో తెలియడం లేదు**

**ప్రజల కష్టాలు తెలుసుకునేందుకే తాజా సర్వే: పొంగులేటి**



హైదరాబాద్, నవంబరు 18 : అన్ని వ్యవస్థలను స్తంభింపజేసి బీఆర్ఎస్ ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వే చేపట్టిందని, దాని ద్వారా ప్రజల ఆస్తులను గుర్తించి వాటిని కొల్లగొట్టారని రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. చాలా గొప్ప సర్వే చేశామని చెప్పిన బీఆర్ఎస్ నేతలు ఉద్దేశపూర్వకంగానే వివరాలను బయటపెట్టలేదని అన్నారు. నాటి సర్వే ద్వారా బీఆర్ఎస్ నాయకులు ఆస్తులు పెంచుకున్నారని విమర్శించారు. సమగ్ర కుటుంబ సర్వే వివరాలు ఎక్కడ ఉన్నాయో తమకూ తెలియడం లేదని పేర్కొన్నారు. సర్కారు చేపట్టిన సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే (సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే)పై విమర్శలు వస్తున్న నేపథ్యంలో పొంగులేటి సచివాలయంలో సోమవారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. రాష్ట్ర ప్రగతికి ఏం చేయాలి? భవిష్యత్తులో ప్రజలకు ఏం అవసరం? అనేది తెలుసుకునేలా సర్వేను శాస్త్రీయంగా చేపట్టామన్నారు. ప్రజల వ్యక్తిగత, కుటుంబ అవసరాలు ఏమిటి, పంచాయతీలు, వార్డులు, డివిజన్లు, నియోజకవర్గాల అవసరాలు ఏమిటి, మారుమూల ప్రాంతాల్లోని ఇబ్బందులు ఏమిటి? తదితర 75 అంశాలపై దృష్టిసారించేందుకే సర్వే నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. 1,16,14,349 కుటుంబాలకు గాను ఆదివారం వరకు 58.3 శాతం (67,72,246) కుటుంబాల సర్వే పూర్తి చేసినట్లు చెప్పారు. నెలాఖరు నాటికి పూర్తిచేస్తామని వివరించారు. విద్యావేత్తలు, మేధావులు సహా అన్ని వర్గాల నుంచి సానుకూల స్పందన వస్తుంటే.. ప్రతిపక్ష బీఆర్ఎస్ మాత్రం సర్వే అసత్య ప్రచారం చేస్తోందని పొంగులేటి మండిపడ్డారు. సంక్షేమ పథకాలు తొలగిస్తారంటూ గందరగోళానికి గురిచేస్తోందని విమర్శించారు. పేదలకు అందించే ఏ పథకాన్నీ సర్వే అనంతరం ఉపసంహరించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందుతాయని, ఎవరూ ఆందోళనకు గురికావొద్దని సూచించారు. కేసీఆర్ కుమార్తె ఎమ్మెల్సీ కవిత వివరాలు ఇచ్చినందుకు అభినందనలు తెలిపారు. కర్ణాటకలో సర్వేను కాంగ్రెస్ ప్రభుత్వం గోప్యంగా ఉంచడంపై ప్రశ్నించగా అక్కడి విషయాలు పూర్తిగా తెలియవని మంత్రి చెప్పారు.

# మహారాష్ట్రలో ముగిసిన ప్రచారం.. రేపే పోలింగ్

**మహారాష్ట్రలో 2 కూటములకూ సవాలే**

**ముగిసిన ప్రచారం.. రేపు పోలింగ్**



హోరాహోరీగా సాగిన ఎన్నికల ప్రచారం సోమవారంతో ముగిసింది. బుధవారం జరిగే పోలింగ్‌పైనే దేశం దృష్టి కేంద్రీకృతమైంది. శివసేన(ఉద్ధవ్ థాకరే వర్గం), ఎన్‌సీపీ(శరద్ పవార్), కాంగ్రెసతో కలిసి మహావికాస్ అఘాడీ పేరుతో పోటీ చేస్తుండగా, శివసేన(షిండే), ఎన్‌సీపీ(అజిత్‌పవార్), బీజేపీ కలిసి మహాయుతి పేరుతో పోటీ చేస్తున్నాయి. మహారాష్ట్రలోని 288 సీట్లలో బీజేపీ అత్యధికంగా 152 స్థానాలకు పోటీ చే స్తోంది. బీజేపీకి చెందిన మరో 19 మంది నేతలు ఎన్‌సీపీ, శివసేన టికెట్లపై పోటీ చేస్తున్నారు. అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్‌సీపీ- 59, ఏక్ నాథ్ షిండే నేతృత్వంలోని శివసేన- 81 సీట్లకు పోటీ చేస్తున్నాయి. మహా వికాస్ అఘాడీ కూటమిలో కాంగ్రెస్ అత్యధికంగా 102, ఉద్ధవ్ థాకరే నేతృత్వంలోని శివసేన-96, శరద్ పవార్ నేతృత్వంలోని ఎన్‌సీపీ- 86 చోట్ల పోటీ చేస్తున్నాయి. బీజేపీతో కాంగ్రెస్-76 చోట్ల నేరుగా తలపడుతోంది. మహారాష్ట్ర ఎన్నికల్లో కుల, మత రాజకీయాలు కీలకపాత్ర పోషిస్తున్నాయి. హిందువులంతా కలిసికట్టుగా ఓటు వేయాలని, ఓట్లు చీలకూడదని బీజేపీ విస్తృతంగా ప్రచారం చేసింది. ఏక్ హైతో సేఫ్ హై, బటేంగేతో కటేంగే పేరిట మోదీ, అమిత్ షా, యోగి ఇచ్చిన నినాదాలు ఈ ఎన్నికల్లో ప్రచారాంశాలయ్యాయి. అదానీ ఒక్కడికే అన్నీ దక్కాలని మోదీ భావిస్తున్నారని, అందుకే ఏక్ హైతో సేఫ్‌హై అని నినాదం చేస్తున్నారని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ విమర్శించారు. ఎన్నికల ముందు మహిళల కోసం మహాయుతి కూటమి ప్రభుత్వం ప్రకటించిన లాడ్లీ బెహనా యోజన గేమ్ ఛేంజర్‌గా మారనున్నదని బీజేపీ అంచనా వేస్తోంది.

జార?ండ్‌లో చివరిదశలో భాగంగా 38 స్థానాలకు బుధవారం ఎన్నికలు జరగనున్నాయి. హేమంత్ సోరేన్ నేతృత్వంలోని ప్రభుత్వాన్ని గద్దె దింపుతామని బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే నేతలు ధీమాగా ఉన్నారు.

**తెలంగాణ సరిహద్దులో ఇదీ పరిస్థితి**

తెలంగాణ సరిహద్దులో మహారాష్ట్రలోని నాందేడ్, యావత్‌మాల్, చంద్రాపూర్, గచ్చిరోలి జిల్లాలు ఉన్నాయి. ఈ జిల్లాల పరిధిలో మొత్తం 25 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. ఈ నాలుగు జిల్లాల్లో తెలుగు వచ్చిన వారు ఎక్కువగా ఉండటంతో సీఎం రేవంత్‌రెడ్డితో పాటు మంత్రులు సీతక్క, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రచారం నిర్వహించారు. ఎంవీఏ అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని కోరారు. మహాయుతి తరపున ఏపి డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ ప్రచారం నిర్వహించారు. యవత్‌మాల్, చంద్రాపూర్, నాందెడ్ జిల్లాల పరిధిలోని కేళాపూర్, రాజురా, డిగ్రస్, కిన్వట్, వణి, చంద్రాపూర్, బల్లార్ష 7 నియోజక వర్గాలలో బీజేపీ, కాంగ్రెస్ కూటముల మధ్య పోటీ నువ్వానేనా అన్నట్లుంది. తెలంగాణ మాజీ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ మాణిక్‌రావ్‌ఠాక్రె పోటీ చేస్తున్న డిగ్రస్ నియోజకవర్గంలో కాంగ్రెసకు బీజేపీ నుంచి తీవ్రమైన పోటీ కనిపిస్తుంది.

**ఒక్కటిగా ఉంటే.. బాగుండేది అదానీయే!**

ముంబై, నవంబరు 18: ‘అందరూ ఒక్కటిగా ఉంటేనే భద్రత (ఏక్ హై తో సేఫ్ హై)’ అని మోదీ ఇచ్చిన నినాదాన్ని రాహుల్‌గాంధీ ఎద్దేవా చేశారు. అందరూ ఒక్కటిగా ఉంటే బాగుండేది అదానీయేనన్నారు. వారిద్దరూ కలిసి ఉంటేనే.. ఇద్దరూ క్షేమంగా ఉంటారని వ్యాఖ్యానించారు. మహారాష్ట్ర ఎన్నికల ప్రచారం ముగింపు చివరి రోజైన సోమవారం రాహుల్ విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఓ ఖజానా పెట్టెను తీసుకొచ్చారు. దానిని తెరిచి అందులో మోదీ, అదానీ కలిసి ఉన్న పోస్టర్‌ను తీసి చూపించారు. ముంబైలోని ధారవి పునర్నిర్మాణ ప్రాజెక్టును అదానీకి కట్టబెట్టడాన్ని ఆయన తప్పుబట్టారు. దీనిపై బీజేపీ మండిపడింది. అదానీతో రాజస్థాన్, తెలంగాణల్లోని కాంగ్రెస్ ప్రభుత్వాలు కుదుర్చుకున్న ఒప్పందాల మాటేమిటని నిలదీసింది. ‘తెలంగాణలో రేవంత్‌రెడ్డి సర్కారు రూ.12,400 కోట్లతో ఒప్పందం కుదుర్చుకుంది. రాజస్థాన్‌లో గత అశోక్ గహ్లోత్ ప్రభుత్వం రూ.46 వేల కోట్ల సోలార్ ప్రాజెక్టును అదానీకి కట్టబెట్టింది. మరి అదానీకి ఎవరితో లింకులున్నట్లు’ అని ప్రశ్నించింది.

## కర్ఫ్యూ ఉల్లంఘించి అల్లర్లు

**మణిపూర్‌లో మరింత క్షీణించిన పరిస్థితి**

**ప్రభుత్వ ఆఫీసులకు నిరసనకారుల తాళాలు**

**మణిపూర్‌కు అదనంగా 5 వేల బలగాలు**

ఇంఫాల్, న్యూఢిల్లీ, నవంబరు 18: మణిపూర్‌లో శాంతిభద్రతల పరిస్థితి మరింత క్షీణించింది. నిరసనకారులు సోమవారం కర్ఫ్యూను ఉల్లంఘించి యథేచ్ఛగా అల్లర్లకు పాల్పడ్డారు. జిరిబమ్ జిల్లాలో ముగ్గురు మహిళలు, ముగ్గురు పిల్లల హత్యకు నిరసనగా కొకొమి(కోఆర్డినేషన్ కమిటీ ఆన్ మణిపూర్ ఇంటిగ్రిటీ) గ్రూపునకు చెందిన కొందరి నేతృత్వంలో జనం ఇంఫాల్ పశ్చిమ జిల్లాలో ప్రభుత్వ కార్యాలయాలకు తాళాలు వేశారు. జిరిబమ్ జిల్లాలో హత్యకు గురైన బాధితులకు న్యాయం చేయాలని నినాదాలు చేస్తూ నిరసనకారులు ఇంఫాల్‌లోని చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ కార్యాలయంలోకి చొచ్చుకుపోయి ప్రధాన గేటుకు తాళం వేశారు. సమీపంలోని పలు కార్యాలయాలకు ఇదేవిధంగా తాళాలు వేశారు. అలాగే కుకి మిలిటెంట్లపై సైనిక చర్య తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఇంఫాల్‌లో కొకొమి చేపట్టిన ధర్నా మూడోరోజుకు చేరుకుంది. మరోవైపు మణిపూర్ ప్రభుత్వం సోమవారం నుంచి బుధవారం వరకు ఏడు జిల్లాల్లో ఇంటర్‌నెట్ సేవలను నిలిపివేసింది. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా వరుసగా రెండోరోజు మణిపూర్‌పై కేంద్ర, ఆ రాష్ట్ర ఉన్నతాధికారులతో సమీక్ష జరిపారు. మరో 5 వేలమంది పారామిలిటరీ సిబ్బందిని ఆ రాష్ట్రానికి పంపాలని నిర్ణయించారు. ఉన్నతాధికారులు ఆ రాష్ట్రంపై దృష్టి పెట్టి వెంటనే అక్కడ శాంతి భద్రతలను పునరుద్ధరించాలని ఆదేశించారు. ఇప్పటికే సీఆర్‌పీఎఫ్ డైరెక్టర్ జనరల్ ఏడీ సింగ్, ఇతర కేంద్ర సాయుధ పోలీసు బలగాల ఉన్నతాధికారులు ఆ రాష్ట్రంలో మకాం వేసి ఉన్నారు. గత వారం పంపిన కేంద్ర సిబ్బందితో కలిపి మొత్తం 218 కంపెనీల కేంద్ర సాయుధ పోలీసు బలగాలు ఆ రాష్ట్రంలో ఉన్నాయి. కాగా జాతీయ దర్యాప్తు సంస్థ(ఎన్ఐఏ) మణిపూర్‌లో తాజాగా చోటు చేసుకున్న హింసకు సంబంధించి మూడు కేసులను నమోదు చేసింది. జిరిబమ్ జిల్లాలో మహిళల హత్య.. సీఆర్‌పీఎఫ్ పోస్టుపై సాయుధ మూక దాడి.. బొరొబెక్రలో ఇళ్ల దహనం, ఒకరి హత్యకు సంబంధించిన కేసుల దర్యాప్తును ఎన్ఐఏ చేపట్టింది. మరోవైపు పార్లమెంటు శీతాకాల సమావేశాలు ప్రారంభం కాక ముందే ప్రధాని మోదీ కల్లోలిత మణిపూర్ రాష్ట్రంలో పర్యటించాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. మణిపూర్‌లో బీజేపీ డబుల్ ఇంజిన్ సర్కార్ పూర్తిగా విఫలమైందని, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, మణిపూర్ సీఎం బీరేన్ సింగ్ రాజీనామా చేయాలని కోరింది. కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ జైరాం రమేష్ ఢిల్లీలోని ఏఐసీసీ ప్రధాన కార్యాలయంలో మణిపూర్ కాంగ్రెస్ చీఫ్ కె. మేఘచంద్ర సింగ్, ఆ రాష్ట్ర ఏఐసీసీ ఇన్‌చార్జ్ గిరీష్ చోడంకర్‌లతో కలిసి సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. నవంబరు 25న పార్లమెంటు సమావేశాలు ప్రారంభం కాకముందే ఆ రాష్ట్రంపై జాతీయ స్థాయిలో అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. జూలై 31 నుంచి మణిపూర్‌కు పూర్తిస్థాయి గవర్నర్ కూడా లేరని పేర్కొన్నారు. పాలనలో విఫలమైన ఆ రాష్ట్ర ముఖ్యమంత్రిని హోం మంత్రి ఎందుకు రక్షిస్తున్నారని ప్రశ్నించారు.

## తుది మెరిట్ జాబితా ఇప్పుడే ఖరారు చేయం

**పీజీ మెడికల్ కౌన్సెలింగ్‌పై హైకోర్టుకు హెల్త్ వర్సిటీ హామీ**

మెడికల్ పీజీ అడ్మిషన్లకు సంబంధించిన తుది మెరిట్ జాబితాను ఇప్పుడే ఖరారు చేయబోమని కాళోజీ వైద్య విశ్వవిద్యాలయం, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి సోమవారం హైకోర్టుకు హామీ ఇచ్చాయి. కౌంటర్ దాఖలు చేసే వరకు ఎలాంటి చర్యలు తీసుకోబోమని తెలిపాయి. కొత్తగా తీసుకొచ్చిన స్థానికత నిబంధలనపై కౌంటర్ దాఖలు చేసేందుకు తగిన సమయం ఇవ్వాలని కోరాయి. దాంతో గడువు ఇచ్చిన హైకోర్టు తదుపరి విచారణను ఈనెల 25కు వాయిదా వేసింది. రాష్ట్ర ప్రభుత్వం అక్టోబర్ 28న జీవో 148 జారీ చేసి.. వైద్య కళాశాలల్లో పీజీ ప్రవేశాల నిబంధనల్లో కొత్త అంశాలను జోడించింది. దీని ప్రకారం పీజీలో ప్రవేశం పొందాలంటే వరుసగా 4 సంవత్సరాలు ఎంబీబీఎస్ ఇక్కడే చదివి ఉండాలి. తెలంగాణ కోటా కింద ఇతర రాష్ట్రాల్లో చదివిన వారు కూడా తెలంగాణ స్థానికతకు అర్హులే. నాన్‌లోకల్ కోటాలో తెలంగాణలో చదివిన వారు మాత్రం స్థానిక కోటాకు అర్హులు కాదు. దీనిని సవాలు చేస్తూ దాదాపు వంద వరకు పిటిషన్‌లు దాఖలయ్యాయి. వీటిపై చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ జే శ్రీనివాసరావుల ధర్మాసనం విచారణ చేపట్టింది.



## అమెరికా పోలీసుల అదుపులో అన్మోల్ బిష్ణోయ్

ముంబయి, నవంబరు 18: గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్ సోదరుడు అన్మోల్ బిష్ణోయ్‌ను అమెరికాలోని కాలిఫోర్నియా పోలీసులు అదుపులోకి తీసుకున్నట్టు సమాచారం అందింది. ముంబయిలోని బాంద్రాలో సినీహీరో సల్మాన్‌ఖాన్ ఇంటివద్ద జరిగిన కాల్పులు, ఎన్‌సీపీ నాయకుడు బాబా సిద్ధిఖీ హత్య కేసులో అన్మోల్ నిందితుడిగా ఉన్నాడు. దీనిపై దర్యాప్తు జరిపిన పోలీసులు పరారీలో ఉన్న అన్మోల్‌పై నాన్‌బెయిల్‌బుల్ వారెంటును జారీ చేశారు. మరో రెండు క్రిమినల్ కేసుల్లో ఎన్ఐఏ కూడా విచారణ జరుపుతోంది. దాదాపు 20 క్రిమినల్ కేసులు ఉండడంతో అతడిని అప్పగించాలని అమెరికా ప్రభుత్వాన్ని కోరింది.



## అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

## రేవంత్ రెడ్డి ఖబర్దార్ ప్రభుత్వ కుట్రను తిప్పికొడతాం

### లంబాడి హక్కుల పోరాట సమితి,జీవియస్ జిల్లా నాయకులు

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) రాష్ట్రంలో అరెస్టు చేయబడ్డ లంబాడి హక్కుల పోరాట సమితి మరియు గిరిజన విద్యార్థి సంఘం నాయకులను తక్షణమే విడుదల చేయాలి.అట్టి అరెస్టులు తీవ్రంగా ఖండిస్తున్నాం,సీఎం రేవంత్ రెడ్డి నియోజకవర్గం లోని గిరిజన ప్రాంతాల భూములను లాక్కోవాలని చూస్తున్న ప్రభుత్వ కుట్రను తిప్పి కొడతాం,వ్యవసాయం చేసుకొని బతికే గిరిజనుల భూముల జోలికి వస్తే ఖబర్దార్ బిడ్డ రేపు జరిగే స్థానిక ఎలక్షన్లో మేమెంటో చూపిస్తాను,ఫార్మా కంపెనీ పేర్లతో అగ్రవర్ణ భూములను పక్కనపెట్టి అమాయక ప్రజల భూములను లాక్కోవాలని చూస్తున్న రేవంత్ రెడ్డి ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు రాష్ట్ర యూత్ వింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ రవి నాయక్ ,జిల్లా అధ్యక్షులు భూక్య సంతోష్ నాయక్,రాష్ట్ర నాయకులు లింగ నాయక్ , రాష్ట్ర కార్యదర్శి శ్రీహరి నాయక్,వర్కింగ్ ప్రసిడెంట్ శేఖర్ లవుడా హరిమోహన్ దేవేందర్ నాయక్ జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్లో తదితరులు పాల్గొన్నారు,బాధితులకు న్యాయం చేయకపోతే త్వరలో భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తాం,లంబాడి హక్కుల పోరాట సమితి మరియు యాదాద్రి గిరిజన విద్యార్థి సంఘం



## ఘనంగా సగరుల కార్తీక మాసం వనభోజనాలు

## ముఖ్యఅతిథులుగా న్యాయవాది రామ్మోహన్ సగర-భాస్కర్ సగర్

హయత్ నగర్ వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)

ఆటోనగర్ హరణి డీర్ పార్క్ లో ఏర్పాటు చేసిన కార్తీక వనభోజన మహోత్సవ కార్యక్రమాన్ని వనస్థలిపురం, హయత్ నగర్, మునగనూరు కు సంబంధించిన సగరులు అందరూ కలిసి కార్తీక మాసం వనభోజనాలను ఘనంగా నిర్వహించారు కుటుంబ సభ్యులతో పెద్ద ఎత్తున వనభోజనాలకు హాజరై ఉల్లాసంగా, ఉత్సాహంగా కుటుంబ సభ్యులతో గడిపారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా ప్రముఖ న్యాయవాది వేముల రామ్మోహన్ సగర, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు భాస్కర్ సాగర్ హాజరయ్యారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పవిత్ర కార్తీక మాసం సందర్భంగా ప్రకృతిలో మమేకమై వనభోజనం చేయటం మన ఆనవాతి అని అన్నారు అందరూ సగరులు తమ పేరు పక్కన సగర లేదా సాగర్ అని పెట్టుకోవాలని, సగరులు ఐక్యమత్యంతో ఉండాలని సూచించారు ఈ వనభోజనాలను నిర్వహించిన స్థానిక సగర సంఘం సీనియర్ నాయకులు దాసుకొండ రంగ రావు వారి కుమారుడైన దాసు కొండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి నారాయణ, వెంకటేష్, గోవిందరావు, జాజిబాబు ,నాగరాజు సగర సంఘం నాయకులు కుటుంబ సభ్యులతో పాల్గొన్నారు



## రైతును రాజు చేయడమే కాంగ్రెస్ లక్ష్యం.. కసిరెడ్డి నారాయణరెడ్డి

### - కొనుగోలు కేంద్రంలో రైతులను ఇబ్బందులు పెటొద్దు

### - ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

కల్వకుర్తి నవంబర్ 18 వార్త మిర్రర్ ప్రతినిధి:-సమాజంలో రైతును రాజు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం మని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. సోమవారం కల్వకుర్తి మండలంలోని సంజాపూర్, మార్చల గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను పిఎసి ఎస్ అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం రైతులను తేమ,ఇతర కారణాలతో అనేక ఇబ్బందులకు గురి చేయడం జరిగిందని.ఇప్పుడు అలా చేయకుండా రైతుల సంక్షేమం కోసం అధికారులు ధాన్యం కొనుగోదారులు కృషి చేయాలని కోరారు.రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సంవత్సరం సన్న ధాన్యానికి 5 వందలు బోనస్ ప్రతి క్వింటలుకు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. రైతులు దళారుల మాటలు నమ్మితే మోసం జరుగుతుందని నేరుగా ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వ్యవసాయ మార్కెట్ కు తీసుకువచ్చి విక్రయాలు జరుపుకోవాలని సూచించారు. అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు చేస్తూ ఎలాంటి మోసాలకు తావు లేకుండా పాటుపడాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు ,ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు,రైతులు తదితరులు పాల్గొన్నారు.



## పబ్బు రాజు గౌడ్ ని ఘనంగా సన్మానించిన బత్తుల విప్లవ కుమార్

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి నవంబర్ 18

చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో సురమాంబ కంతమహేశ్వర స్వామి కళ్యాణం మహోత్సవ సందర్భంగా చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ వార్డు సభ్యులు బత్తుల విప్లవ కుమార్ గౌడ్ నివాస గృహానికి సోమవారం రోజున కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పబ్బు రాజు గౌడ్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా బత్తుల విప్లవ కుమార్ గౌడ్ వాణి దంపతులు పబ్బు రాజు గౌడ్ కి ఘనంగా స్వాగతం పలికి శాలువతో సన్మానించి శ్రీ కంతమహేశ్వర స్వామి ప్రతిమను బహుకరించారు. అనంతరం బత్తుల విప్లవ కుమార్ గౌడు ఏర్పాటు చేసిన ఆతిథ్యాన్ని స్వీకరించారు. తరంతరం పబ్బు రాజు గౌడ్ మాట్లాడుతూ శ్రీ కంత మహేశ్వర స్వామి ఆశీర్వాదంతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని చౌటుప్పల్ మున్సిపాలిటీలో ఘనంగ లో శ్రీ కంతమహేశ్వర స్వామి ఉత్సవాలను మహోత్సవాన్ని నిర్వహించిన గౌడ కులస్తులను ఈ సందర్భంగా అభినందించారు..

# అన్నపూర్ణ ఎస్టేట్ లో ఘనంగా 28వ అయ్యప్ప స్వామి మహా పడిపూజ

కాప్రా,వార్త మిర్రర్,నవంబర్18:కుషాయిగూడ పారిశ్రామికవాడలోని అన్నపూర్ణ ఎస్టేట్ లో అయ్యప్ప భక్త బృందం అధ్వర్యంలో అయప్ప స్వామి 28వ మహపడి పూజను కన్నుల పండువగా నిర్వహించారు.గురుస్వామి వాసిరెడ్డి శివ ప్రసాద్ రావు అధ్వర్యంలో ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సహకారంతో శభరిమల తాంత్రీ శ్రీనివాసరావన్ మహపడి పూజను ఘనంగా జరిపించారు.పూజా ప్రాంగణంలో విఘ్నేశ్వరుడు,సుబ్రమణ్యాస్వామి, అయ్యప్ప స్వామిల ప్రతిమలతో కేరళ శభరిమల ఆలయం మాదిరిగా బంగారు వర్ణంతో కుడిన 18 పడి మెట్లను ఏర్పాటు చేసి పూలు,పండ్లతో అందంగా అలంకరించారు.గురుస్వాములు కె.రాజశేఖర్,సిహెచ్ క్రిష్ణప్రసాద్ 18వ పడి సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం స్వాములను ఘనంగా సన్మానించి కొబ్బరి మోక్కలను అందజేశారు.ఈ సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గం ఎమ్మేల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్లు ప్రభుదాన్,దేవేందర్ రెడ్డి,మాజీ కార్పొరేటర్ కొత్త రామారావులతో కలసి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.సాయంత్రం నుంచి రాత్రి వరకు స్వామివారి కీర్తనలు.భజనలతో అయ్యప్ప స్వామి నామస్మరణతో మారుమోగింది.కోదాడ భాస్కర్ గురుస్వామి భక్త బృదం అలపించిన పాటలకు కన్నెస్వాములు,భక్తులు లయబద్ధంగా నృత్యాలు చేస్తూ చూపరులను అకట్టుకున్నారు. పూజ అనంతరం భక్తులకు స్వామివారి తీర్థ ప్రసాదాలు అన్నదానం వితరణ చేశారు.



ఈకార్యక్రమంలో గురుస్వాములు ఉప్పలపాటి రఘు, ఎస్ఆర్ శ్రీనివాస్రరావు,మందా శివగంగాధర్, పి.శ్రీనివాసరావు(శేమ),మధుకర్ రెడ్డి,వీరశేఖర్, అమర్నాద్,ఎన్.రామారావు బదార్ల సాంబశివరావు, అశోక్ గౌడ్,బి.ఆనంద్ గౌడ్,విష్ణుమోహన్ రావు, మల్లిఖార్జున్ రెడ్డి స్వాములు వివిధ పార్టీల నాయకులతో పాటు పెద్ద ఎత్తున భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## ఆయిల్ ఫామ్ పంట పై రైతులకు అవగాహన సదస్సు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 18జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఆలూర్ లో జగిత్యాల ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో రైతులకు ఆయిల్ పామ్ పంట సాగుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల నియోజకవర్గ ఉద్యాన అధికారి కందుకూరి స్వాతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ పంటకు కోతుల బెడద, ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టం ఉండదని ఖచ్చితమైన మార్కెటింగ్ వ్యవస్థ కలదని, ప్రస్తుతం దాని ధర టన్ను కు 19,000 రూపాయలు ఉందని, ప్రభుత్వం మొక్కలను, డ్రిప్ పరికరాలను 90 శాతం సబ్సిడిపై అందజేస్తుందని, మొక్క నాటిన 3 సంవత్సరాల తర్వాత కాత మొదలై 30 సంవత్సరాల వరకు ప్రతి నెల దిగుబడి ఇస్తుందని తెలిపారు. 30 సంవత్సరాల వరకు అన్ని రకాల పంటలను అంతర పంటలుగా వేసుకోవచ్చని, దీనికిగాను నిర్వహణ నిమిత్తం ఒక ఎకరానికి ఒక సంవత్సరానికి రూ.4,200 రూపాయల చొప్పున 4 సంవత్సరాల వరకు 16,800 రూపాయలను రెతులకు అందజేయబడునని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.



## దుబాయి రామాజి పేట్ వారధి సంఘం చేయూత

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 18 జగిత్యాల జిల్లా రాయికల్ మండలం లోని రామాజి పేట్ గ్రామానికి చెందిన న్యావ నంది మధు అనే యువకుడు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. కాగ మృతుని కుటుంబం పేదరికం తో ఉండడంతో ప్రవాస భారతీయులు దుబాయ్ లో వారధి సంఘం మృతుని కుటుంబానికి అండగా నిలిచేందుకు ఆర్థిక చేయూత నందించారు. ఉపాధి నిమిత్తం దుబాయ్ దేశం వెళ్లిన రామాజి పేట్ యువకులు 56 మంది కలిసి దుబాయ్ వారధి సంఘం ను ఏర్పాటు చేశారు. కాగ వీరు గ్రామంలో వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాల తోపాటు, సేవ కార్యక్రమాలకు ఆర్థిక చేయూత అందజేస్తున్నారు. దీనిలో భాగంగానే మృతుడు మధు కుటుంబానికి 10,000 పది వేలు ఆర్థిక సాయం అందజేసి తమ సేవ భావాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా దుబాయ్ వారధి సంఘం సభ్యులను గ్రామస్తులు అభినందించారు.



## గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్

## న్యాయవాదిగా రాపర్తి వెంకటేష్ గౌడ్ నియామకం

**- నియామకానికి సహకరించిన వారందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు:**

**రాపర్తి వెంకటేష్ గౌడ్**

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)

తెలంగాణ హైకోర్టులో ప్రభుత్వం తరపున వాదించేందుకు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ న్యాయవాదిగా రాపర్తి వెంకటేష్ గౌడ్ నియామకం ఈ సందర్భంగా తనకు సహకరించిన పెద్దలు అడిషనల్ అడ్వకేట్ జనరల్ రజనీకాంత్ రెడ్డి, అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి గార్లను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు రాపర్తి వెంకటేష్ గౌడ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ తాను రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావాలని కాంగ్రెస్ పార్టీ తరఫున అనేక కార్యక్రమాలు చేపట్టానన్నారు, కాంగ్రెస్ ప్రకటించిన 6 గ్యారెంటీలను ప్రజలకు వివరించి తన వంతు కృషి చేశానని తెలిపారు మునుగోడు నియోజకవర్గం లో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గెలుపుకు కృషి చేశానన్నారు నా కృషి ఫలించింది అన్నారు, నా కృషి నా పట్టుదల పార్టీ అధిష్టానం గుర్తించి ప్రభుత్వం నాకు ఈ అవకాశం ఇవ్వడం నా అదృష్టం అని అన్నారు, నా నియామకానికి సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, లీగల్ సెల్ చైర్మన్ అశోక్ గౌడ్, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి గార్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ న్యాయవాది రాపర్తి వెంకటేష్ గౌడ్



## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు క్రీడా సామాగ్రి పంపిణీ

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 18 జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని రామాజీపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు నిజమాబాద్ కు చెందిన స్వచ్ఛంద సేవ కార్యకర్త ధనుంజయ యాదవ్ పాఠశాల విద్యార్థులు క్రికెట్ ఆడెందుకు కావలసిన క్రీడ సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా సామాజిక సేవకుని పాఠశాల అధ్యాపక బృందం నాయకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరేందర్, ఉపాధ్యాయులు విజయ్ కుమార్, ప్రతాప్ రెడ్డి, గ్రామ నాయకులు కోల రాజు, హరీష్ రావు, సుధీర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ముచ్చర్ల పెంటమ్మ దశదినకర్మ లో పాల్గొన్న ఎమ్మెల్యే బాలు నాయక్

పీ.ఏ.పల్లి నవంబర్ 18 వార్త మిర్రర్ :

పి.ఏ. పల్లి మండల పరిధిలోని కోదండ పురం గ్రామానికి చెందిన మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ముచ్చర్ల ఏడుకొండలు గారి తల్లి ముచ్చర్ల పెంటమ్మ గత కొన్ని రోజుల క్రితం మరణించగా సోమవారము నాడు దశదినకర్మ సందర్భంగా ముచ్చర్ల పెంటమ్మ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్,జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కుక్కల గోవర్ధన్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు ఎల్లయ్య యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ సతీష్ రెడ్డి,తెర సత్యనారాయణ రెడ్డి, శీరందాస్ కృష్ణయ్య, మాజీ ఎంపీపీ భవాని పవన్ కుమార్,మేకల శ్రీనివాస్ యాదవ్,మాజి మున్సిపల్ చైర్మన్ వద్య దేవేందర్ నాయక్, పీఏసీఎస్ చైర్మన్ శ్రీశైలం యాదవ్, ఆంధ్ర రాజేష్, గోవింద్,గురువయ్య, శేఖర్,చంద్ర రెడ్డి,గడ్డం వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## బాలుడి చికిత్స కోసం ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేష్ సహాయం



నేరేడుగొమ్ము నవంబర్ 18 వార్త మిర్రర్:::తెలంగాణ బాలుడికి వైద్య ఖర్చుల కొరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ఆర్థక సహాయం చేశారు నల్లగొండ జిల్లా నేరేదిగోమ్ము మండలం పెద్దమునిగల్ గ్రామానికి చెందిన టిడిపీ కార్యకర్త పసుపులేటి ఆంజనేయులు కుమారుడికి గుండెలో నాలుగు గదులలో మూడు గదులు మూసుకుపోవడ%శీ%తో ప్రాణాపాయ స్థితిలో ఉండటతో హైదరాబాద్ లోని రేయిన్బో హాస్పిటల్ లో చికిత్స కొరకు హాస్పిటల్ యాజమాన్యం మూడు లక్షల యాభై వేల రూపాయలు ఖర్చు అవుతుంది అని తెలిపారు, ఆర్థిక స్థోమత లేకపోవడం తో ఆంజనేయులు తెలంగాణ తెలుగుదేశం రాష్ట్ర పార్టీ నాయకులు నాయకులు జామల్ పూర్ వంశీ ని సంప్రదించారు, ట్విట్టర్ లో నారా లోకేష్ తెలంగాణ టి టిడిపి కార్యకర్త కుమారుడి వైద్యం కొరకు ఆర్థిక సహాయం చేయాలనీ అభ్యర్తించారు సానుకూలంగా స్పందించిన మంత్రి లోకేష్ టీడీపీ కార్యకర్త కు సహాయం చేయడం తో టీడీపీ నియోజకవర్గ స్థానిక నాయకులు కార్యకర్తలు హర్షం చేశారు



## ప్రశాంతంగా ముగిసిన గ్రూప్ 3 పరీక్ష

రెండవ ఈరోజు కేంద్రాలను పరిశీలించిన సబ్ కలెక్టర్ మిర్యాలగూడ, నవంబర్ 18:-( వార్త మిర్రర్) టీజీపిఎస్సి ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రూపు 3 పరీక్షల మూడో పేపర్ పరీక్షలను సోమవారం మిర్యాలగూడ పట్టణ, మండలంలోని పరీక్ష కేంద్రాలను మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ సందర్శించి పరిశీలించారు. సబ్ కలెక్టర్ అమిత్ మిర్యాలగూడ పట్టణంలోని వాసవి కాలనీ కాకతీయ స్కూలు, మండలంలోని తుంగపాడు గ్రామంలోని తెలంగాణ మోడల్ స్కూల్ పరీక్షా కేంద్రాలను సబ్ కలెక్టర్ అమిత్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రూపు 3 పరీక్షల మూడు పేపర్లు ప్రశాంతంగా విజయవంతంగా నిర్వహించామన్నారు. అధికారులు, సిబ్బంది సమర్ధవంతంగా పని చేశారని ఆయన అన్నారు. ఆయన వెంట మిర్యాలగూడ తహసిల్దార్ ఎన్.హరిబాబు, ఎంఎఓ, డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు గుర్రం సరిత లున్నారు.



# మండల కేంద్రంలో జూనియర్ కాలేజ్ మంజూరు.

వార్త మిర్రర్ మేడిపల్లి ప్రతినిధి నవంబర్18:

జగిత్యాల జిల్లా మేడిపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల మంజూరు చేస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జీవోను విడుదల చేసింది.గత ప్రభుత్వ హయాంలో జూనియర్ కళాశాల కోసం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అనేక ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. మేడిపల్లి మండల కేంద్రంతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు జూనియర్ కళాశాల లేక అనేక ప్రాంతాలకు వెళ్లడం వలన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మేడిపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయడం వల్ల విద్యార్థిని విద్యార్థులకు దూర భారం తగ్గుతుందని ఆనాడు ఆది శ్రీనివాస్ అనేక పోరాటాలు చేశారు.కాగా గత శాసనసభ ఎన్నికల్లో తన ఎమ్మెల్యేగా గెలిపిస్తే మేడిపల్లి మండల కేంద్రానికి జూనియర్ కళాశాల మంజూరు చేస్తానని ఇచ్చిన హామీని నెరవేరుస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కృషితో సోమవారం రోజున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జూనియర్ కళాశాల మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.జూనియర్ కాలేజీ మంజూరు చేయడం పట్ల ప్రజలు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.కాగా జూనియర్ కళాశాల మంజూరికి కృషి చేసిన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



# సమాజంలో విద్య యొక్క ప్రాముఖ్యత.

వార్త మిర్రర్ మేడిపల్లి ప్రతినిధి నవంబర్ 18:జగిత్యాల జిల్లా మేడిపల్లి మండల కేంద్రంలోని కేరళ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ కరస్పాండెంట్ ఎంఎం సజీవ్ ఆధ్వర్యంలో స్కూల్లో సెమినార్ సోమవారం రోజున ఏర్పాటు చేశారు. ఈ సెమినార్ లో విద్యార్థులు విద్య ముఖ్యం అని చెప్పడం ఒక చిన్నమాట . ఒక్కరి జీవితాన్ని మెరుగుపరుచుకోవడానికి విద్య ఒక ఆయుధం. ఇది బహుశా ఒకరి జీవితాన్ని మార్చడానికి చాలా ముఖ్యమైన సాధనం. పిల్లల చదువు ఇంట్లోనే ప్రారంభం అవుతుంది . ఇది మరణంతో ముగిసే జీవితకాల ప్రక్రియ . విద్య ఖచ్చితంగా ఒక వ్యక్తి జీవిత నాణ్యతను నిర్ణయిస్తుంది. విద్య ఒకరి జ్ఞానాన్ని నైపున్యాలను మెరుగుపరుస్తుంది. వక్తిత్వాన్ని, వైఖరిని అభివృద్ధి చేస్తుంది అత్యంత గమనించదగినది, విద్య ప్రజలకు ఉఫాధి అవకాశాలను ప్రభావితం చేస్తుంది అని పిల్లలు ఈ సెమినార్లో ప్రతిభను చాటారు ఈ కార్యక్రమంలో కేరళ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ కరస్పాండెంట్ ఎంఎం సజీవ్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉరి వేసుకుని గృహిణి ఆత్మహత్య

మిర్యాలగూడ , నవంబర్ 18:- (వార్త మిర్రర్ ప్రతినిధి) మిర్యాలగూడ పట్టణం హౌసింగ్ బోర్డు కాలనీలో కొమ్ము మౌనిక (31) సోమవారం ఉదయం 11:15 గంటలకు అద్దెకున్న ఇంట్లోని వంట గదిలో సీలింగ్ ఫ్యాన్ కు పంచతో ఉరి వేసుకుని చనిపోయినట్టు వన్ టౌన్ పోలీస్ ఇన్స్పెక్టర్ కోట కరుణాకర్ తెలిపారు. కుటుంబ కలహాలతో ఉరి వేసుకున్నట్టు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ విషయంలో అనుమానస్పద మృతిగా కేసు నమోదు చేశామని ఇన్స్పెక్టర్ కరుణాకర్ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



# శ్రీ భమరాంభిక మల్లికార్జున స్వామి దేవాలయ నూతన పాలక వర్గ ఎన్నిక

దేవరకొండ నవంబర్ 18 వార్త మిర్రర్. :

దేవరకొండ నందీశ్వర నగర్ శ్రీ భమరాంభిక మల్లికార్జున స్వామి దేవాలయ నూతన పాలక వర్గానికి ఈరోజు నిర్వహణ కమిటీ ఎన్నికలు నిర్వహించడం జరిగింది. ఆలయ ఆవరణలో జరిగిన నూతన పాలకవర్గ ఎన్నికలలో ఏకగ్రీవంగా అధ్యక్షులుగా పానుగంటి మల్లయ్య, కార్యదర్శిగా శీలా వెంకన్న, కోశాధికారిగా ఇమ్మడి భద్రయ్య లను ఎన్నుకోవడం జరిగింది. ఎన్నికల నిర్వాహక కమిటీ నూతనంగా ఎన్నికైన పాలక సభ్యులకు నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా దేవరకొండ మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్త్య దేవేందర్ నాయక్ నూతనంగా ఎన్నికైన పాలకవర్గ సభ్యులను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, దొడ్డి వెంకటేశ్వర్లు, కర్నాటి పురుషోత్తం, దాచేపల్లి ధనుంజయ్, నీల బుచ్చయ్య, భీష్మచారి, ఊరుకొండ సత్యనారాయణ, రాజు, దామెర కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## నిజాయితీ చాటుకున్న యువకుడు

## రోడ్డుపై దొరికిన రూ.2 లక్షలను పోలీసులకు అందజేసిన సతీష్ యాదవ్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 18..లాలాపేట కు చెందిన సతీష్ అనే యువకుడు సోమవారం ఉదయం లాలపేటలోని అయ్యప్ప స్వామి దేవాలయం మీదుగా నడుచుకుంటూ వెళుతుండగా రోడ్డు మార్గంలో రెండు లక్షల రూపాయలు కనబడ్డాయి. వెంటనే స్థానిక కాంగ్రెస్ నాయకుడు కిషోర్ యాదవ్ కు సమాచారం అందజేసి ఆయన సహాయంతో లాలాగూడ పోలీసులను సంప్రదించి సదరు రెండు లక్షల రూపాయలు పోలీసులకు అప్పగించి తన నిజాయితీ చాటుకున్నాడు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ కలమల.రఘు బాబు, పోలీసులు సతీష్, కిషోర్ యాదవ్ ను అభినందించారు.

# ఐకేపీ కొనుగోలు కేంద్రాల ద్వారా 19, 641క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు

## చౌకధరల దుకాణాలకై 25వరకు దరఖాస్తుకు గడువు

## సబ్ కలెక్టర్ అమిత్



మిర్యాలగూడ, నవంబర్ 18:- (వార్త మిర్రర్ ప్రతినిధి) మిర్యాలగూడ రెవిన్యూ డివిజన్ పరిధిలో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటి వరకు సుమారు 19, 641క్వింటాల్ల ధాన్యం రైతుల నుండి కొనుగోలు చేసినట్టు స్థానిక సబ్ కలెక్టర్ ఎం.నారాయణ అమిత్ తెలిపారు. సోమవారం స్థానిక సబ్ కలెక్టరేట్ లోని ఆయన ఛాంబర్ లో విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఇందులో 18,798 క్వింటాళ్ల దొడ్డు ధాన్యం, 846 క్వింటాళ్ల సన్నరకం ధాన్యం ఉందని ఆయన అన్నారు.ప్రజా పంపిణీ వ్యవస్థ కింద సుమారు 30 చౌక ధరల దుకాణాలకు డీలర్ల నియామకానికి ఆయా కేటగిరీల నుండి 25 సాయంత్రం 5 లోపు సంబంధిత మండల తహసిల్దార్ల కు దరఖాస్తు చేసుకోవాలని సబ్ కలెక్టర్ అమిత్ అన్నారు. ఈ నెల 18 వరకు దరఖాస్తు ఉండేనని పొడిగించామని, దరఖాస్తు చేసుకోవాలనుకునే వారు రూ.250 రూపాయలు డిడి రెవిన్యూ డివిజన్ మిర్యాలగూడ పేరున డిడి తీసి డిడి ప్రతిని, నివాస, కుల, విద్యార్హత ధృవీకరణ పత్రాలు జతపర్చి ఏ కేటగిరీ కింద దరఖాస్తు చేస్తున్నారో పేర్కొనాలని ఆయన తెలిపారు. మిర్యాలగూడ మండలంలోని ఎస్టీ కీ కేటాయించిన కిష్టాపురం, సీత్యాతండా, జంకుతండలు , ఓసిలకు రాయినిపాలెం, మిర్యాలగూడ పట్టణం బాపూజీనగర్ ఓసి, శాంతీనగర్ బిసి, బంగారుగడ్డ ఓసి మహిళ, మాడ్గులపల్లి మండలం చెరువుపల్లి-2 ఓసి మహిళా, గజలపురం బిసి, కన్నేకల్ ఓసి, అడవిదేవులపల్లి మండలం మొల్కచర్ల బిసి, నిడమానూరు మండలం బంకాపూర్ ఓసి, ఎంజి క్యాంపు ఓసి మహిళా, మార్తివరిగూడెం బిసి మహిళా, అనుముల మండలం పాలెం ఓసి, చింతగూడెం 3ఎస్సి, పెద్దవూర మండలం పిన్నవూర ఎస్సి, తిరుమలగిరి సాగర్ మండలం తిరుమలగిరి- 2ఓసి, ఆల్వాల బిసి మహిళ, జమ్మన్నపేట ఎస్టీ, థ్రిపుప్రారం మండలం సత్యనారాయణపురం బిసి, గంటారావు క్యాంపు ఓసి, బడాయిగడ్డ ఎస్టీ, వస్రంతండా ఎస్టీ, త్రిపురారం - 2 బిసి, కంపాసాగర్ ఓసి, వేములపల్లి మండలం రావులపెంట ఓసి, తిమ్మరెడ్డిగూడెం ఎస్సి, దామర చర్ల మండలం కొండ్రపోల్ ఓసి, పర్తు నాయక్ తండా ఎస్టీలకు రిజర్వ్ చేసినట్టు తెలిపారు. వ్రాత పరీక్ష మిర్యాలగూడ పట్టణంలో నిర్వహిస్తారని 80 మార్కులు, మౌఖిక పరీక్షకు 20 మార్కులుంటాయని తెలిపారు. కనీసం 32 మార్కులు సాధించిన వారిని 1: 5నిష్పత్తిలో నియమిస్తామని తెలిపారు.

# పల్లవి అంతర్జాతీయ స్కూల్ గండిపేట్ లో ఘనంగా స్ట్రోక్స్ అండ్ స్ట్రైట్స్ అనిర్వేద సంబరాలు

## కన్నుల పండుగ క్రీడా వారోత్సవ వేడుక



సికింద్రాబాద్, వార్తా మిర్రర్ నవంబర్ 18 ......పల్లవి అంతర్జాతీయ పాఠశాల గండిపేటలో (స్ట్రోక్స్ అండ్ స్ట్రైట్స్ అనిర్వేద క్రీడా వారోత్సవాల ముగింపు వేడుకలు మరియు నేత్ర పేరుతో సృజనాత్మక కళాకృతుల ప్రదర్శన ప్రారంభోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. క్రీడా వారోత్సవాల ముగింపు వేడుక జ్యోతి ప్రజ్వలనంతో ప్రారంభించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు హేమ మద ఋషి సంవత్సరాంతం జరిగిన కార్యక్రమాలను వివరించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పల్లవి విద్యాసంస్థల సీఈవో మల్కా యశస్వి, తెలంగాణ స్విమ్మింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి, గౌరవ అతిథులుగా బ్యాట్మెంటన్ క్రీడాకారిణి అభిలాష అనీష్ , చలనచిత్ర నటి గీతా భాస్కర్ హాజరయ్యారు. అభిలాష అనీష్ విద్యార్థులను తల్లిదండ్రులను ఉద్దేశించి క్రీడల యొక్క ప్రాముఖ్యతను వివరించి వివిధ క్రీడలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులను అభినందించారు. ఈ పాఠశాల నుండి రాష్ట్ర, అంతర్రాష్ట్ర, జాతీయస్థాయిలో వివిధ రంగాల క్రీడలలో విజయాన్ని సాధించిన విద్యార్థులను విశేష అభినందనలతో గౌరవ పురస్కారాలను అందించారు. పల్లవి విద్యాసంస్థల సీఈవో మల్కా యశస్వి విద్యార్థుల ప్రతిభను వేనోళ్ళ పొగిడారు. క్రీడా వారోత్సవాలలో వివిధ రకాల క్రీడా పోటీలలో విజయకేతనం ఎగురవేసిన విద్యార్థులకు బహుమతులు మరియు ప్రశంసా పత్రాలను బహుకరించి ప్రోత్సహించారు. విద్యార్థుల కృషి వెనక ఎంతో ప్రోత్సాహాన్ని అందించిన తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. విద్యార్థులను వివిధ క్రీడలలో రాణించడానికి తగిన తర్ఫీదునిచ్చి ప్రోత్సాహాన్ని, సహాయ సహకారాలను అందించిన క్రీడా ఉపాధ్యాయులను అభినందించారు. క్రీడలతో పాటు సృజనాత్మకత, కళాత్మకత కూడా అధ్యయనంలో భాగం 'నేత్ర' అంటూ కన్నుల పండుగగా కళాత్మక ప్రదర్శనను ఏర్పాటు చేశారు. ఆ ప్రదర్శనలో వివిధ రకాల కళాకృతులు అనగా హస్త కళ, చిత్రకళ, శిల్పకళ, రంగుల అద్దకం, చేనేత తయారీ మొదలగు ప్రదర్శనలు ప్రదర్శించబడ్డాయి. వీటిని విక్రయించడం ద్వారా వచ్చిన ధనమును అనాధ శరణాయాలకు అందించడం ద్వారా విద్యార్థులలో దాతృత్వ గుణమును పెంపొందించారు. విద్యార్థులు తమ నృత్య ప్రదర్శన ద్వారా వీక్షకులను, కనువిందు చేశారు. పాఠశాల ఉప ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి మీను ఈ కార్యక్రమం విజయవంతంగా కొనసాగడానికి కృషిచేసి తమ వంతు సహాయ అందించిన ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర బృందానికి ధన్యవాదములు తెలియజేశారు.

# భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ అల్ ఇండియా మహాసభను విజయవంతం చేయండి

## యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కలమూరి పరుశురాం




దేవరకొండ నవంబర్ 18 వార్త మిర్రర్ :భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ యుఎస్ఎఫ్ఐ మొట్టమొదటి అఖిల భారత మహాసభలు 2024 డిసెంబర్ 14,15 తేదీలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విజయవాడ కేంద్రంలో నిర్వహించడం జరుగుతుంది అని దేవరకొండ పట్టణంలో ని ప్రభుత్వ బాలికల పాఠశాలలో విద్యార్థులతో యూఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కలమూరి పరశురాం అన్నారు.యూఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం 1984 సంవత్సరంలో ఉస్మానియా యూనివర్సిటీ పోరాటల గడ్డమీద ఏర్పడింది. అధ్యయనం ఐక్యత పోరాటం అనే నినాదంతో ముందు సాగుతోంది. దేశంలో అందరికీ సమాన విద్య అవకాశాలు కల్పించాలని విద్యారంగా అభివృద్ధికై వాటి నుంచి నేటి వరకు కృషి చేస్తూ వస్తుంది. దేశవ్యాప్తంగా విద్యారంగంలో వస్తున్న మార్పులను చర్చించి భవిష్యత్తు ఉద్యమాలు కార్చిన రూపొందించుకోవడం ఈ మహాసభ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో వేదిక కాబోతుంది. మహిళలపై అనేక దాడులు హత్యలు జరుగుతున్నాయి వాటిపైన ప్రభుత్వాలు పటిష్ఠమైన నిర్ణయాలు తీసుకొని పరిరక్షించే దిశగా ముందడుగులు వేయాలని సూచించారు. అదేవిధంగా ప్రభుత్వ విద్య వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నారు. విద్య హక్కు చట్టం అమలు నోచుకోవడం లేదు. దేశంలో కొఠారి కమిషన్ ప్రకారం నిధులు కేటాయించాలని ఉన్న ఎన్డిఏ ప్రభుత్వం అధికారంలో వచ్చినప్పటినుండి విద్యను పూర్తిగా మతోన్మాద భావజాలంలోకి తీసుకుపోయే విధంగా నిర్ణయాలు చేస్తుంది. కేంద్ర బడ్జెట్ లో కూడా కనీసం ప్రణాళిక ఇవ్వడం సిగ్గుచేటు. కేంద్ర బడ్జెట్లో విద్య యొక్క 10 శాతం నిధులు కేటాయించాలి. జిడిపిలో ఆరు శాతం నిధులు కేటాయించాలని ఉన్న దానికి భిన్నంగా నిధులకోత విధిస్తూ విద్యను ప్రైవేటీకరణ కార్పొరేటర్ వైపుకు నెట్టే ప్రయత్నం పాలకులు చేస్తున్నారు. విద్యారంగంలో పాలక ప్రభుత్వాలు తీసుకొస్తున్న విధానాలపై మరిన్ని ఉద్యమాలు పోరాటాలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కాబట్టి జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని కోరారు కార్యక్రమంలో యూఎస్ ఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు మహ్మద్ సౌభాన్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు


# వనభోజనాల విశిష్టత ఏంటీ.. కార్తీక మాసంలోనే ఎందుకు వెళ్లాలి?



తిరుమల శంకర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 18కార్తీకమాసం వచ్చిందంటే.. తెలుగు రాష్ట్రాల్లో వన భోజనాల సందడి ప్రారంభం అవుతుంది. అయితే.. కార్తీక మాసంలో వన భోజనాలకు ఎందుకు వెళ్లాలి.. దాని విశిష్టత ఏంటనేది చాలామందికి తెలియదు. కార్తీకమాసం వనభోజనాలకు ఎంతో ప్రాముఖ్యత ఉంది. అదేంటో ఓసారి చూద్దాం.వనభోజనాల విశిష్టతవనము అంటే అనేక వృక్షాల సముదాయం. రావి, మర్రి, మారేడు, మద్ది, మోదుగ, జమ్మి, ఉసిరి, నేరేడు, మామిడి, వేప, పనస వంటి వృక్షాలతోపాటు.. తులసి, అరటి, జామ, కొబ్బరి, నిమ్మ, మొక్కలతో రకరకాల పూల మొక్కలతో ఉండాలి దాన్నే వనము అంటారు. దాహం వేస్తే దప్పిక తీర్చడానికి ఓ సెలయేరు ఉండాలి. ఇవి ఉన్నచోట జింకలు, కుందేళ్లు, నెమళ్లు, చిలుకలు మొదలైన సాదు ప్రాణులు ఉంటాయి. దాన్నే వనము అంటారు. వనము అంటే నివసించడానికి అనువైన ప్రదేశం అని అర్థం. వేటకు, క్రూరత్వానికి తావులేనిది. ఆ వనాన్ని దేవతా స్వరూపం అంటారు. వృక్షాలు, మొక్కలు.. దేవతలకూ, మహర్షులకూ ప్రతిరూపాలు. అలాంటి వనాలను ఏడాదికి ఒక్కసారైనా దర్శించాలని మన పూర్వీకులు చెప్పేవారు. అందుకు ఆధ్యాత్మిక, ఆరోగ్య కారణాలు ఉన్నాయి. కార్తీకమాసం నాటికి.. వానలు ముగిసి, వెన్నెల రాత్రులు ప్రారంభమౌతాయి. చలి అంతగా ముదరని సమశీతోష్ణ వాతావరణం ఉంటుంది. మనసుకు ఆనందాన్ని., ఆహ్లాదాన్ని కలిగించే మాసం ఈ కార్తీకమాసం. ఆధ్యాత్మికపరంగా శివ, కేశవులకు ప్రీతికరమైనది ఈ కార్తీకమాసం. అందుకే శివ, కేశవ భక్తులు ఒకచోట చేరి ఐకమత్యంతో, ఆనందంగా గడపడానికి అవకాశం కల్పించేది ఈ కార్తీకమాసం.పైన చెప్పిన వృక్షాలు, మొక్కలు, చెట్లు పచ్చగా చిగుర్చి, పరిశుద్ధమైన, ఆరోగ్యకరమైన ప్రాణవాయువును ప్రకృతిలో విహరింపజేసేదే ఈ కార్తీకమాసం. అందుకే కార్తీకమాసంలో వనభోజనాలకు వెళ్లాలని పూర్వీకులు చెప్పేవారు.అయితే.. ఇంత పుణ్యప్రదమైన ఈ కార్తీకమాసంలో వనవిహారం చేసిరండి అంటే ఎవరూ వెళ్లరు. ఎందుకంటే ఆకలేస్తే ఏలా అని.. అందుకే వనభోజనాలు ఏర్పాటు చేసారు మన పెద్దలు. వనభోజనం అంటే, కేవలం తిని తిరగడమే కాదు. దానికో పద్ధతి, నియమం కూడా పెట్టారు. సూర్యోదయానికి ముందే వనానికి చేరుకోవాలి. ఓ వృక్షం కింద దేవతా విగ్రహాలను ఉంచి పూలదండలతో అలంకరించాలి. సామూహికంగా కలసి చేసిన శాకాహార వంట పూర్తైన తర్వాత.. ఆ పదార్థాలను పూజా స్థలానికి చేర్చి.. అందరూ కలిసి దేవతారాధన చేయాలి. ఆ ప్రసాదాన్ని వడ్డించుకొని తినాలి. ఆ తర్వాత ఆట పాటలకు అవకాశం ఇవ్వాలి. దీంతో బంధాలు బలపడతాయని పెద్దలు చెబుతుంటారు.

# మాలధారణ భక్తుల అన్నదానానికి వాసుపల్లి రూ. 10,000 విరాళం

## విశాఖపట్నం వార్త్ మిర్రర్ - అయ్యప్ప స్వాములకు ఆసరాగా ఉంటాం,మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్



మాల ధరించే అయ్యప్ప, భవాని భక్తుల అన్నదానానికి మాజీ ఎమ్మెల్యే, దక్షిణ నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ రూ. 10,000 విరాళం అందజేశారు. సోమవారం ఆశీలమెట్ట కార్యాలయంలో 33వ వార్డు అల్లిపురం బంగారం మెట్ట కాలనీ బూరెల చిన్న ఆధ్వర్యంలో మాలధారణ భక్తుల అన్నదానానికి రూ. 10,000 సొంత నిధులను అందజేశారు. ఈ సందర్భంగా వాసుపల్లి మాట్లాడుతూ కార్తీక మాసంలో అయ్యప్పస్వామి, శ్రీ కనకదుర్గమ్మలను భక్తిశ్రద్ధలతో 41 దినములు మాలధరించే భక్తులకు అన్నదానం, కైంకర్యం నకు అవసరమైన సహాయ సహకారాలు అందించడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. కార్తీక మాసంలో జరిగే ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తుల్లో దైవచింతన పెంచుతోందన్నారు. తాను చేసే సేవా కార్యక్రమాల్లో భాగంగా మాలధారణ భక్తులకు తన వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని వాసుపల్లి గణేష్ కుమార్ ఈ సందర్భంగా తెలియజేశారు. కార్యక్రమంలో మాజీ కళింగ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ సనపల రవీంద్ర భరత్, దక్షణ వైసీపీ నేతలు గనగల్ల రామరాజు,వాసు తదితరులు పాల్గొన్నారు

# లగచర్ల ఘటనపై ఓయూలో నిజ నిర్ధారణ కమిటీ సమావేశం

సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 18...నిజ నిర్ధారణ కమిటీ సమావేశంలో భాగంగా సోమవారం సాయంత్రం ఓయూ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో సమావేశమ య్యారు. లగచర్ల ఫార్మా భూముల సేకరణలో గిరిజన రైతుల పై పెట్టిన కేసులు, కలెక్టర్ పైన జరిగిన దాడి విషయం. అదేవిధంగా లంబాడి మహిళల మీద కొందరు పోలీసు అధికారులు అసభ్యంగా ప్రవర్తించిన తీరు మీద నిజానిర్ధారణ కమిటీ 20న ఆ గ్రామంలో పర్యటించి వివరాలను సేకరించడానికి ప్రతినిధుల బృందంతో వెళ్లనున్నట్లు సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షుడు భూక్య సంజీవ నాయక్ తెలిపారు. నిజానిర్ధారణ కమిటీలో పౌర హక్కుల సంఘంతో పాటు అన్ని గిరిజన సంఘాలు జేఏసీగా ఏర్పాటు అయిన విషయం అందరికి తెలిసిందే అన్నారు. ఉదయం 8 గంటలకు మహావిర్ హాస్పిటల్ లకిడికాపూల్ అక్కడినుంచి సమావేశమై బయలుదేరి అక్కడికి చేరుకుంటాం ప్రభుత్వం ప్రతినిధుల బృందాన్ని ఎలాంటి అడ్డంకం చెప్పకుండా ధర్మంగా సందర్శనకు సహకరించాల్సిందిగా ఈ సమావేశంలో కోరనైనదన్నారు. అదే విదంగా బంజారా బిడ్డలైన కాంగ్రెస్ పార్టీ మహబూబాద్ పార్లమెంట్ సభ్యులు బలరాం నాయక్, శాసనసభ్యులు రామచంద్రనాయక్, బాలు నాయక్, గాంధీభవన్ లో ఇచ్చిన మీడియా సమావేశంలో పేర్కొన్న అంశాలు పూర్తిగా ప్రభుత్వాన్ని సమర్థించే విధంగా ప్రభుత్వాన్ని ఆదుకునే పద్ధతుల్లో మాట్లాడడం జరిగిందన్నారు. ప్రధానంగా జాతి బిడ్డలై జాతి ఆడబిడ్డల మీద జరిగిన అసభ్య కార్యక్రమం ఏదైతే అరెస్టు పేరు మీద అలజడి చేశారో జాతిబిడ్డలై దానిమీద మాట్లాడకపోవడం చాలా బాధగలుగుతున్నారు. అక్కడ గిరిజనులకు



200 ఎకరాలు ఉంది 300 ఎకరాలే ఉంది అని మాట్లాడడం సిగ్గుచేటన్నారు. ఫార్మా కంపెనీకి ఎన్ని ఎకరాలు గిరిజనులది అనేది ఎవరు అడగలేదు అక్కడ గిరిజన భూములను లాక్కోడానికి గిరిజనులను అసభ్యంగా మహిళల పట్ల ప్రవర్తించడానికి తీవ్రంగా నిజనిర్ధారణ కమిటీ గిరిజన సంఘాలుగా ఖండిస్తున్నామన్నారు. దీనిమీద మాట్లాడాల్సింది పోయి ప్రభుత్వాన్ని సమర్థించే భజన కమిటీలో ఉండడం జాతిలో పుట్టి దారుణంగా వ్యవహరించడం పట్ల జాతి సభ్య సమాజం తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం మాజీ ప్రొఫెసర్ చంద్రు నాయక్, విద్యార్థి సంఘ నాయకులు శ్రీను నాయక్, నిరుద్యోగ జేసి నాయకులు మూతిలాల్ నాయక్, ఉస్మానియా విశ్వవిద్యాలయం ఈశ్వర్ లాల్ నాయక్ ప్రవీణ్ నాయక్, విద్యార్థి నాయకులు పాల్గొన్నారు..

# ఉమ్మడి నల్గొండ జిల్లాలో మల్కంబ్ క్రీడలో ఎంపిక ట్రినిటీ బాలబాలికలు

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి నవంబర్ 18 చౌటుప్పల్ లో ఉమ్మడి నల్గొండ జిల్లా మల్కంబ్ క్రీడలో బాలబాలికల పాఠశాల క్రీడా జట్ల ఎంపిక ప్రక్రియను చౌటుప్పల్ మండలం విద్యాశాఖ అధికారి గురువారావు ట్రినిటీ ఉన్నత పాఠశాలల చైర్మన్ కేవిబి కృష్ణారావు పి. కృష్ణమూర్తి గౌడ్ పిఈటిఏ టిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి క్రీడలను ప్రారంభించారు. మల్కంబ్ క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. క్రీడల అబ్జర్వర్ గా వి,బిక్కు వ్యవహరించారు. ఈ క్రమంలో ట్రినిటీ ఉన్నత పాఠశాల డైరెక్టర్,ప్రిన్సిపల్ వి మంజుల మల్కంబ్ కోచ్ ఎం,గోపాల్ పి ఈ టి ఎన్ కిరణ్, జి,మహేష్ పాల్గొన్నారు. బాలికల కోచ్ ఎన్ సుమతి టీ,వినోద పాల్గొన్నారు. ఎంపికైన ఉమ్మడి నల్గొండ జిల్లా మల్కంబ్ క్రీడాకారులు 14 బాలబాలికలు అక్షిత, చిత్రాక్షి, వైష్ణవి, సాన్విత, మోక్షిత, సంస్కృతి, మణి,సాత్విక్, శ్రీ గణేష్, రాదేశ్యామ్, చరణ్ సాయి, కరణ్ 17 బాలబాలికలు లోహిత,నీరజ,సాత్విక,కీర్తి,వైష్ణవి, ప్రీతి చరణ్య, శ్రీ హర్ష,గణేష్, గణేశ్వర్,దీక్షిత్, దిలీప్, మణిదీప్. 19 బాల బాలికలు సహస్ర, దిశ, జ్ఞాన శ్రీ, హారిక,లాస్య,అక్షిత, హేమంత్, సాయి శశాంక్,అభినవ్,అనీష్,విశాల్,భార్గవ్



# ఆ కంపెనీల్లో పెట్టుబడితో మూడేళ్లల్లోనే నమ్మలేని లాభాలు.. టాప్ సెవెన్ కంపెనీలివే

చిన్న పొదుపు పథకాల వైపు స్థిర రాబడి కోసం కొంత మంది పెట్టుబడిదారులు వెళ్తూ ఉంటారు. అయితే మరి కొంతమంది మాత్రం స్టాక్స్‌లో పెట్టుబడికి ముందుకు వస్తున్నారు. రిస్క్ అయినా పర్లేదు అనుకునే వారిక తక్కువ సమయంలో అధిక రాబడికి ఇవి సౌలభ్యంగా ఉంటాయి. ఇటీవల ట్రేడింగ్ సెషన్‌లో తీవ్ర పతనం మధ్య స్మాల్ క్యాప్, మిడాక్యాప్ సూచీలు భారీ అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. బీఎస్ఈ స్మాల్‌క్యాప్ గేజ్ 5.11 శాతం క్షీణించగా, మిడ్ క్యాప్ ఇండెక్స్ 4.20 శాతం క్షీణించింది. ప్రస్తుత రోజుల్లో డబ్బు సంపాదించడం అనేది ప్రతి ఒక్కరూ చేసే పనే అయినా పెద్ద స్థాయి అవసరాలకు సొమ్ము లేక ఇబ్బంది పడుతున్నారు. అయితే భవిష్యత్ అవసరాలను అర్థం చేసుకుని ఇప్పటి నుంచే పెట్టుబడి మార్గం వైపు పయనించే వాడే అప్పులపాలు కాకుండా ఉంటారని నిపుణుల భావన ఈ నేపథ్యంలో చిన్న పొదుపు పథకాల వైపు స్థిర రాబడి కోసం కొంత మంది పెట్టుబడిదారులు వెళ్తూ ఉంటారు. అయితే మరి కొంతమంది మాత్రం స్టాక్స్‌లో పెట్టుబడికి ముందుకు వస్తున్నారు. రిస్క్ అయినా పర్లేదు అనుకునే వారిక తక్కువ సమయంలో అధిక రాబడికి ఇవి సౌలభ్యంగా ఉంటాయి. ఇటీవల ట్రేడింగ్ సెషన్‌లో తీవ్ర పతనం మధ్య స్మాల్ క్యాప్, మిడాక్యాప్ సూచీలు భారీ అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. బీఎస్ఈ స్మాల్‌క్యాప్ గేజ్ 5.11 శాతం క్షీణించగా, మిడ్ క్యాప్ ఇండెక్స్ 4.20 శాతం క్షీణించింది. అయితే ఇంత క్షీణతలో కూడా కొన్ని కంపెనీల పెట్టుబడిదారులు మాత్రం ఎలాంటి నష్టం లేకుండా లాభాలను గడిస్తున్నారు. ప్రస్తుతం మూడేళ్ల నుంచి పెట్టుబడిదారులకు మంచి లాభాలను ఇస్తున్న లార్జ్‌క్యాప్ ఈక్విటీ కంపెనీల గురించి ఓ సారి తెలుసుకుందాం. నిప్పాన్ ఇండియా లార్జ్ క్యాప్ ఫండ్ ఎస్అండ్‌పీ బీఎస్ఈ 100 ఇండెక్స్‌లో ఉన్న నిప్పాన్ ఇండియా లార్జ్ క్యాప్ ఫండ్ గత మూడేళ్లలో డైరెక్ట్ ప్లాన్లో 23.09 శాతం, రెగ్యులర్ 22.06 శాతం రాబడిని అందించింది. దీని నిర్వహణలో రోజువారీ ఆస్తులు (ఏయూఎం) రూ. 23,307.26 కోట్లుగా ఉంది. ఐసీఐసీఐ



ప్రుడెన్షియల్ బ్లూచిప్ ఫండ్‌నిఫ్టీ 100 ఇండెక్స్‌లో ఒక భాగం అయిన ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ బ్లూచిప్ ఫండ్ గత మూడేళ్లలో డైరెక్ట్ ప్లాన్‌లో 20.29 శాతం, రెగ్యులర్లో 19.57 శాతం రాబడిని అందించింది. దీని నిర్వహణలో రోజువారీ ఆస్తులు (ఏయూఎం) రూ. 52,186.35 కోట్లుగా ఉన్నాయి. ఎస్అండ్ పీ బీఎస్ఈ 100 ఇండెక్స్ ఒక భాగం అయిన జేఎం లార్జ్ క్యాప్ ఫండ్ గత మూడేళ్లలో డైరెక్ట్ ప్లాన్‌లో 19.77 శాతం, రెగ్యులర్ ప్లాన్లో 18.74 శాతం రాబడిని అందించింది. దీని నిర్వహణలో రోజువారీ ఆస్తులు (ఏయూఎం) రూ. 108.19 కోట్లుగా ఉన్నాయి. హెచ్‌డీఎఫ్‌సీ టాప్ 100 ఫండ్‌నిఫ్టీ 100 ఇండెక్స్ ఉన్న హెచ్‌డీఎఫ్‌సీ టాప్ 100 ఫండ్ గత మూడేళ్లలో డైరెక్ట్ ప్లాన్లో 20.08 శాతం, రెగ్యులర్ 19.37 శాతం రాబడిని అందించింది. దీని నిర్వహణలో రోజువారీ ఆస్తులు (ఏయూఎం) రూ. 31,859.12 కోట్లుగా ఉన్నాయి. బరోడా బీఎన్‌పీ పారిబాస్ లార్డ్ క్యాప్ ఫండ్ నిఫ్టీ 100 ఇండెక్స్ ఒక భాగం అయిన బరోడా బీఎన్‌పీ పారిబాస్ లార్జ్ క్యాప్ ఫండ్ గత మూడేళ్లలో డైరెక్ట్ ప్లాన్లో 18.31 శాతం రాబడిని ఆర్జించింది.

# బంగారం ధరలు మరింత పెరుగుతాయా? మార్కెట్ నిపుణులు ఏం చెబుతున్నారు

బంగారం ధరలు ఆకాశన్నంటుతున్నాయి. రోజుకీ రోజుకీ కొత్త ఎత్తులను అందుకుంటున్నాయి. గత కొన్ని నెలలుగా ఒకే తరహాలో పెరుగుతూ వెళ్తున్నాయి. అయితే ఇటీవల ఆల్ టైమ్ గరిష్ట స్థాయి నుంచి కాస్త వెనక్కి తగ్గినట్లు కనిపించాయి. దీని ప్రధాన కారణం యూఎస్(యూనైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికాలో) ద్రవ్యోల్బణం. ఇది మార్కెట్ ను నిరాశలోకి నెట్టింది. అంతేకాక స్టాక్ మార్కెట్ తో పాటు క్రిప్టో కరెన్సీ మార్కెట్ కూడా గత పక్షం రోజులుగా ఇదే ట్రెండ్ ను చవిచూశాయి. బంగారం ధరలు ఆకాశన్నంటుతున్నాయి. రోజుకీ రోజుకీ కొత్త ఎత్తులను అందుకుంటున్నాయి. గత కొన్ని నెలలుగా ఒకే తరహాలో పెరుగుతూ వెళ్తున్నాయి. అయితే ఇటీవల ఆల్ టైమ్ గరిష్ట స్థాయి నుంచి కాస్త వెనక్కి తగ్గినట్లు కనిపించాయి. దీని ప్రధాన కారణం యూఎస్(యూనైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికాలో) ద్రవ్యోల్బణం. ఇది మార్కెట్ ను నిరాశలోకి నెట్టింది. అంతేకాక స్టాక్ మార్కెట్ తో పాటు క్రిప్టో కరెన్సీ మార్కెట్ కూడా గత పక్షం రోజులుగా ఇదే ట్రెండ్ ను చవిచూశాయి. అదే సమయంలో బంగారం రేట్లు కూడా కాస్త తగ్గినట్లు కనిపించాయి. ఈక్రమంలో రానున్న కాలంలో పరిస్థితి ఎలా ఉండబోతోంది. బంగారం, వెండి ధరల్లో మార్పులు ఎలా ఉంటాయి? ఈ విషయాలపై హెచ్‌డీఎఫ్సీ సెక్యూరిటీస్ లో కమోడిటీ అండ్ కరెన్సీ హెడ్ అనూజ్ గుప్తా తన అభిప్రాయాలను వెల్లడించారు. ఆ వివరాలు ఇప్పుడు చూద్దాం..బంగారు రేట్లు తగ్గడానికి కారణం..బంగారం ధరలు ఇటీవలి ఆల్ టైమ్ గరిష్ట స్థాయి నుంచి వెనక్కి తగ్గాయి. దీనికి కారణం నిరాశపరిచిన యూఎస్ ద్రవ్యోల్బణం డేటా సమీప-కాల యూఎస్ ఫెడ్ వడ్డీ రేటు తగ్గింపు అంచనాలను నమోదు చేయడమే. ఇంతలో యూరోజోన్, చైనీస్ ఆర్థిక వ్యవస్థలలో కొనసాగుతున్న భౌగోళిక రాజకీయ అశాంతి కూడా బంగారం ధరలు తగ్గడానికి కారణమవుతున్నాయి. ఇది కాకుండా, ప్రపంచవ్యాప్తంగా ఉన్న గ్లోబల్ సెంట్రల్ బ్యాంకులు బంగారాన్ని కొనుగోలు చేస్తున్నాయి. ఇది విలువైన పసుపు మెటల్ ధరకు మద్దతునిస్తుంది. పెట్టుబడి దారులకు రిస్క్ ఉంటుందా..గత రెండు వారాల్లో బంగారం ధర 5 శాతానికి పైగా పెరిగింది. కాబట్టి బంగారం పెట్టుబడిదారులు ప్రస్తుత బంగారం, వెండి ధరల్లో 2 శాతం నుంచి 3 శాతం కరెక్షన్ కోసం వేచి ఉండాలి. ఫిబ్రవరి 2024కి సంబంధించిన నిరాశాజనకమైన యూఎస్ ద్రవ్యోల్బణం డేటా యూఎస్ ఫెడ్‌ని కీలక వడ్డీ రేట్లను పెంచడానికి



బలవంతం చేయవచ్చు. ఇది యూఎస్ ట్రెజరీ ఈల్డ్‌లు, యూఎస్ డాలర్ ఇండెక్స్‌లో ర్యాలీని పెంచింది. ఫలితంగా బంగారంపై ప్రతికూలతలు కలుగచేస్తుంది. మరోవైపు బంగారం ధరలు, స్టాక్ మార్కెట్, బిట్‌కాయిన్ ధరలు ఒకే దిశలో కదులుతున్నాయి. దీనికి కారణం ఏంటంటే లిక్విడిటీ, మొమెంటం ఈ మూడు ఆస్తులను కలిపి నడుపుతున్నాయి. బిట్‌కాయిన్ ఈటీఎఫ్‌లకు డిమాండ్ పెరగడం వంటి ప్రత్యేక అంశాలు కూడా బంగారం ధరలు, స్టాక్ మార్కెట్ ట్రెండ్‌లు, బిట్‌కాయిన్ ధరలు ఒకే దిశలో వెళ్లడానికి కారణం. యూఎస్ ఫెడ్ వడ్డీ రేటు సమీప కాలంలో బులియన్ ధరలను నిర్దేశిస్తుందని భావిస్తున్నారు. ఇది కాకుండా, భౌగోళిక రాజకీయ అశాంతి, రాజకీయ అనిశ్చితి మరింత పెరగడం, భవిష్యత్తులో మార్కెట్‌లో బంగారానికి డిమాండ్‌ను పెంచవచ్చు. ఈ క్రమంలో దీర్ఘకాలిక కోణంలో చూస్తే సెప్టెంబర్ 2024 చివరి నాటికి, కామెక్స్ స్పాట్ గోల్డ్ ధర 2,250 డాలర్ల నుంచి 2,300 డాలర్ల పెరగవచ్చు. మన దేశ కరెన్సీ ప్రకారం ఆ ధరలు రూ. 67,000 నుంచి రూ. 67,500 వరకూ పెరిగే అవకాశం. వెండి ధర నేడు ఔన్సుకు 20డాలర్ల నుంచి 27డాలర్ల వరకు విస్తృత స్థాయిలో ఉంది. ముగింపు 27డాలర్ల స్థాయి కంటే ఎక్కువ బ్రేక్‌అవుట్ ఇచ్చిన తర్వాత వెండి ధర బుల్లిష్‌గా మారవచ్చు. మరిన్ని బిజినెస్ వార్తల కోసం ఇక్కడ క్లిక్ చేయండి..

# అతి తక్కువ వడ్డీకే పర్సనల్ లోన్లు.. ఈ బ్యాంకుల్లో ప్రాసెసింగ్ ఫీజు కూడా తక్కువే

ఈ రుణాలు మీ ఊహించని ఖర్చులను కవర్ చేస్తాయి. ఎటువంటి పత్రాలు కూడా అవసరం లేదు. అయితే దీనిలో వడ్డీ మాత్రం మిగిలిన రుణ రకాలతో పోల్చితే అధికంగా ఉంటాయి. ఎందుకంటే వీటిని అసురక్షిత రుణాలుగా బ్యాంకర్లు వర్గీకరిస్తారు. క్రెడిట్ కార్డు రుణాలతో పోల్చితే మాత్రం తక్కువ వడ్డీ రేట్లే ఉంటాయి. వీటిల్లో వడ్డీ రేట్లు అన్ని బ్యాంకుల్లో ఒకలా ఉండవు. అలాగే వ్యక్తులను బట్టి కూడా మారుతుంటాయి. అత్యవసర పరిస్థితుల్లో ఆర్థిక వెసులుబాటును కల్పించేవి పరనల్ లోన్లు(వ్యక్తిగత రుణాలు). బయటి వ్యక్తుల వద్ద అప్పులు చేయకుండా బ్యాంకులో ఎటువంటి తనఖా లేకుండా మంజూరయ్యే లోన్లు ఇవి. ఈ రుణాలు మీ ఊహించని ఖర్చులను కవర్ చేస్తాయి. ఎటువంటి పత్రాలు కూడా అవసరం లేదు. అయితే దీనిలో వడ్డీ మాత్రం మిగిలిన రుణ రకాలతో పోల్చితే అధికంగా ఉంటాయి. ఎందుకంటే వీటిని అసురక్షిత రుణాలుగా బ్యాంకర్లు వర్గీకరిస్తారు. క్రెడిట్ కార్డు రుణాలతో పోల్చితే మాత్రం తక్కువ వడ్డీ రేట్లే ఉంటాయి. వీటిల్లో వడ్డీ రేట్లు అన్ని బ్యాంకుల్లో ఒకలా ఉండవు. అలాగే వ్యక్తులను బట్టి కూడా మారుతుంటాయి. రుణ గ్రహీతల వయస్సు, వారి క్రెడిట్ చరిత్ర, నెలవారీ ఆదాయం, ఇప్పటికే ఉన్న రుణాలు, మొత్తం ఆర్థిక పరిస్థితి, యజమాని వర్గం (ఎంఎన్సీ/ ప్రభుత్వం/ రక్షణ, మొదలైనవి)ను బట్టి మారుతుంటుంది. అదే సమంలో మీ క్రెడిట్ స్కోర్ ఎంత ఎక్కువగా ఉంటే, అంత తక్కువకు మీరు రుణాలు పొందుకునే అవకాశం ఉంటుంది. ప్రస్తుతం అందుబాటులో ఉన్న డేటా ప్రకారం(మార్చి 13,




2024 నాటికి) ఈ పర్సనల్ లోన్లపై హెచ్డీఎఫ్సీ బ్యాంక్ అతి తక్కువ వడ్డీ రేటు 10.50% అందిస్తోంది. మిగిలిన బ్యాంకులలో వడ్డీ రేట్లు ఎలా ఉన్నాయో తెలుసుకుందాం.. హెచ్‌డీఎఫ్సీ బ్యాంక్.. ఈ బ్యాంక్ అత్యల్ప వడ్డీ రేటు అందిస్తోంది. ఏడాదికి 10.50శాతం నుంచి వడ్డీ రేటు ప్రారంభమవుతుంది. 5 సంవత్సరాల కాలవ్యవధిలో రూ. 5 లక్షల రుణ మొత్తానికి ఈఎంఐ రూ. 10,747 నుంచి ప్రారంభమవుతుంది.



# పార్టీ నేతల సమక్షంలో వెంకటేష్ గౌడ్ జన్మదిన వేడుకలు

వార్త మిర్రర్ శంషాబాద్ శంషాబాద్ మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దూడల వెంకటేష్ గౌడ్ జన్మదినాన్ని పురస్కరించుకొని సోమవారం శంషాబాద్ మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యువనేత ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, అభిమానులు ప్రత్యేక పూజలు, అర్చనలు చేశారు. అలాగే, వాడ వాడల కేకులు కట్ చేసి సంబరాలు నిర్వహించడంతో పండుగ వాతావరణం నెలకొన్నది ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసిన వారు చేవెళ్ల ప్రసాద్, చెన్నారెడ్డి, తోట రాములు, జలపల్లి శ్రీనివాస్, ముత్యాల సురేష్, సాయి, సీనియర్ పాత్రికేయులు కే. యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.



# ఉపాకర్ చారిటబుల్ ట్రస్ట్ సాయం

విశాఖపట్నం వార్త మిర్రర్ శ్రీ కంచర్ల అచ్చుతరావు, ఆరిలోవ నెహ్రూనగర్, సంఘ సభ్యులు అయినటువంటి, గాలి దాసు అనే వ్యక్తి కి అనారోగ్య%శీ% గా ఉన్నారని వాళ్ల ఫ్యామిలీ మెంబెర్స్ ద్వారా తెలుసుకొని శ్రీ కంచర్ల అచ్చుతరావు వారిని ఉపాకర్ చారిటబుల్ ట్రస్ట్ ఆఫీస్ కి పిలిపించి 10,000 రూపాయలు ఆర్థికంగా సహాయం చేసారు, వారి కుటుంబానికి ఎప్పుడు ఏ సహాయం వచ్చిన నేను ముందుంటాను అని మాట ఇచ్చారు



# యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామికి కలిసి వచ్చిన కార్తిక మాసం ఆదాయం

### కార్తీక మాసం కావడంతో భక్తులరద్దీతో ఆలయం కిటకిటలాడుతోంది

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)

తెలంగాణ తిరుపతిగా పేరుగాంచిన యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంలో భక్తుల రద్దీ విపరీతంగా పెరిగింది. కార్తీక మాసం కావటంతో భక్తుల రద్దీతో ఆలయం కిటకిటలాడుతోంది. కార్తీక మాసం, కలసిరావటంతో తెల్లవారుజాము నుంచే స్వామివారి దర్శనం కోసం భక్తులు బారులు తీరారు. భక్తుల రద్దీ కారణంగా యాదగిరిగుట్ట పరిసర ప్రాంతాలు భక్త జనసంద్రంగా మారాయి. యాదాద్రీశుడి దర్శనానికి దాదాపు 3 గంటల సమయం పడుతోంది. స్వామి వారి నిత్య పూజలు, నిత్య కల్యాణోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి



# మానసిక ఉల్లాసాన్ని పెంపొందించు కోవడానికి యువత క్రీడల పట్ల ఆసక్తి చూపాలి

### తెలంగాణ అమరవీరుల స్మారక క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు మాధవరం నరసింహారావు ఆధ్వర్యంలో బహుమతులు అందజేత కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి హరీష్ రావు

ఎల్బీనగర్ 18 నవంబర్ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్థాయని, యువకులు ఫోన్లను వదిలి క్రీడల పట్ల ఆసక్తి కలపరచాలని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు పేర్కొన్నారు. సోమవారం ఇబ్రహీంపట్నం నియోజకవర్గంతుర్కయంజాల్ మున్సిపాలిటీలోని జెబి గ్రౌండ్ లో తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మాధవరం నరసింహా రావు ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ అమర వీరుల స్మారక క్రికెట్ టోర్నమెంట్ (తెలంగాణ చాపియన్స్ ట్రోఫి) బహుమతుల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హరీష్ రావు పాల్గొని క్రీడాకారులకు బహుమతులు అందజేసారు. ఈ కార్యక్రమానికి ఎల్ బి నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష, హైదారాబాద్ క్రికెట్ అసోసియేషన్ చైర్మన్ జగన్ మోహన్ రావు , రాష్ట్ర కార్పొరేషన్ మాజీ చైర్మన్లు ఎర్రోళ్ల శ్రీనివాస్ , విప్లవ్ కుమార్ , జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మెన్ సత్తు వెంకటరమణారెడ్డి, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు అనంతుల రాజిరెడ్డి, సామా బుచ్చిరెడ్డి, యువజన విభాగం నాయకులు గుర్రం శ్రీకాంత్ రెడ్డి, సింగిడి నవీన్ కుమార్, గొరిగే ప్రదీప్ కుర్మా, నర్రా ప్రశాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.